తెలుగు దినపత్రిక https://aksharagalam.com

# అక్షరగళం

ప్రతి అక్షరం ప్రజల కోసం

D NEWS

Published From: Medchal-Malkajgiri | సంపుటి: 5 సంచిక: 83 పేజీలు : 08 | శనివారం 14-3- 2026 వెల: 3 రూ/.

## అమ్మ బాటలో చిన్నమ్మ



**చెన్నై** దివంగత తమిళనాడు ముఖ్యమంత్రి జయలలిత స్నేహితురాలు, అన్నాడీఎంకే బహిష్కృత నాయకురాలు వీకే శశికళ తన పార్టీ పేరును శుక్రవారం ప్రకటించారు. 'ఆల్ ఇండియా పురచ్చి తలైవర్ మక్కల్ మున్నేట్ర కళగం' గా తెలిపారు. తన పార్టీ గుర్తుగా 'కొబ్బరి తోట' ప్రకటించిన శశికళ.. ఇది ఐక్యతకు చిహ్నమని తెలిపారు. అనుచరులతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడిన చిన్నమ్మ తమ పార్టీ ఒక ఉమ్మడి కుటుంబంలా పనిచేస్తుందని వెల్లడించారు.
ఎంజీఆర్, జయలలితల అనుచరురాలిగా ఈ పార్టీని పెట్టినట్టు శశికళ స్పష్టం చేశారు. ఈ పార్టీతో తనను తాను అనుసంధానించుకున్నానని,

2లో..

# పేదల జోలికి వెళితే మాకు మళ్లీ అధికారం రాదు

### - 'మూసీ ఇన్వైట్స్' కార్యక్రమంలో సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు

**హైదరాబాద్** పేదల జోలికి వెళితే మాకు మళ్లీ అధికారం వస్తుందా, అలాంటప్పుడు మేం పేదలకు అన్యాయం ఎందుకు చేస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. పేదలకు మేం మంచి చేస్తే, తాము అధికారంలోకి రాలేమని ప్రతిపక్ష నాయకులకు భయం పట్టుకుందని విమర్శించారు. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'మూసీ ఇన్వైట్స్' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మూసీ అభివృద్ధిని బాధ్యతాయుతంగా చేపట్టాలని ప్రయత్నిస్తున్నామని అన్నారు. రెండేళ్లుగా అధికారులతో క్షుణ్ణంగా ప్రతి అంశం పరిశీలించాకే ముందడుగు వేస్తున్నామని తెలిపారు. వందేళ్ల క్రితం నిర్మించిన జలాశయాలు ఇప్పటికీ ప్రజల దాహార్తిని తీరుస్తున్నాయని పేర్కొన్నారు. మూసీ రివర్ ఫ్రంట్ వంటి ప్రాజెక్టులకు కొంతమంది అడ్డుపడే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.మూసీ, ఈసా సంగమ స్థానం లంగర్ హౌస్ వద్ద బాపూఘాట్‌ను పర్యాటక కేంద్రంగా చేస్తామని అన్నారు. మూసీ, గోదావరి జలాలతో ప్రజల దాహార్తిని తీర్చే ప్రయత్నం చేస్తామని అన్నారు. ఘనమైన చరిత్ర కలిగిన మూసీ చరిత్ర కాలగర్భంలో కలిసిపోతే ఎలా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టే ప్రాజెక్టులు ఎవరికీ వ్యతిరేకం కాదని అన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం ప్రాజెక్టులను అడ్డుకోవద్దని కోరారు. పాతబస్తీలో మెట్రో, రోడ్ల విస్తరణ పనులు వేగంగా జరుగుతున్నాయని ముఖ్యమంత్రి వెల్లడించారు. హైదరాబాద్ నగరంలో చెరువులను పునరుద్ధరిస్తున్నామని, ప్రజలు కూడా తమను స్వాగతిస్తున్నారని తెలిపారు. మూసీ అభివృద్ధిని అడ్డుకుంటున్న వారు ఇప్పుడు అదే కాలువ పక్కన నివసించగలుగుతారా అని ప్రశ్నించారు. అలాంటి వారికి కంటైనర్‌లు ఇస్తానని, నివసించాలని సవాల్ చేశారు.మూసీ ప్రక్షాళన చేయకపోతే నల్గొండ తీవ్రంగా దెబ్బతింటుందని, భవిష్యత్తు తరాలు కోలుకోలేని విధంగా నష్టపోతాయని అన్నారు. అన్నింటిని పరిగణనలోకి తీసుకుని మూసీ ప్రాజెక్టుపై ముందుకు వెళుతున్నామని అన్నారు. శుక్రాచార్యుడు, ఆయన శిష్యులు నిత్యం యజ్ఞాలను భగ్నం చేసేవారని, కానీ దేవుళ్లు ఆ యజ్ఞాలను ఆపకుండా కొనసాగించారని అన్నారు. ప్రజల మంచి కోసం ప్రాజెక్టులపై తాము కూడా ముందుకు సాగుతామని స్పష్టం చేశారు. తాను హిందువునని, కర్మ సిద్ధాంతాన్ని నమ్ముతానని తెలిపారు. వేరే మతాలను కూడా గౌరవిస్తానని అన్నారు. హైదరాబాద్ నగరం కాంక్రీట్ జంగిల్‌లా మారిపోయిందని ముఖ్యమంత్రి అన్నారు. తన ఇంట్లో 1,300 ఫీట్లు వేస్తే కానీ బోరులో నీళ్లు రాలేదని చెప్పారు. అండర్ గ్రౌండ్ వాటర్ పడిపోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. మూసీ పరివాహక ప్రాంతంలో 10 వేల కుటుంబాలు ఉన్నాయని, ప్రక్షాళన నేపథ్యంలో ఒక్కో కుటుంబానికి ఎంత ఇద్దామో ప్రతిపక్షాలు చెప్పాలని సూచించారు. బాధిత కుటుంబాలకు ఇప్పటికే రూ.10 వేల బెడ్రూంలు ఇచ్చామని తెలిపారు.పేద ప్రజలతో తాను శత్రుత్వం ఎందుకు పెంచుకుంటానని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. వారితో కంటతడి పెట్టించాల్సిన అవసరం తనకేమిటని అన్నారు. పేదలకు మంచి చేస్తేనే మళ్లీ అధికారంలోకి వస్తామనే విషయం తనకు తెలుసని అన్నారు.

దుబాయ్ కంటే హైదరాబాద్ సురక్షితమైన ప్రాంతమని ఆయన అన్నారు. ప్రస్తుతం సోషల్ మీడియా అబద్ధాల వేదిక అయిందని ఆందోళన వ్యక్తం చేశారు. అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. గాంధీ సరోవర్‌కు రూ.200 కోట్లు కేటాయిస్తుంటే రూ.5 వేల కోట్లు అని ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీరు గొప్ప గొప్ప చదువులు చదువుకోవచ్చు, నేను ప్రభుత్వ కాలేజీలో చదువుకోవచ్చు, కానీ అన్నీ నేర్చుకుంటున్నానని ముఖ్యమంత్రి అన్నారు.అయినా అభివృద్ధి వద్దని మీరంతా చెబితే ఆపేస్తానని ముఖ్యమంత్రి అన్నారు. మీకు అవసరం లేని అభివృద్ధి నాకెందుకని ప్రశ్నించారు. తాను మంచికి ప్రతినిధిగా కావాలనుకుంటున్నానని అన్నారు. తెలంగాణకు రెండో ముఖ్యమంత్రి అయ్యే అవకాశం తనకు వచ్చిందని, రెండు మంచి పనులు చేయాలనే ఆలోచనతో ఉన్నానని అన్నారు. గాంధీని చంపిన వాళ్లు కూడా ఈరోజు నీతులు చెబుతున్నారని ఎద్దేవా చేశారు.



## మూసీ ప్రాజెక్టుకు బీజేపీ వ్యతిరేకం కాదు

### - పేదలను దెబ్బతీస్తే మాత్రం పోరాటమేనన్న బీజేపీ చీఫ్



**హైదరాబాద్** మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టుపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు తమ పార్టీ వైఖరిని స్పష్టం చేస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. తాము మూసీ నది శుద్ధికి లేదా అభివృద్ధికి ఎప్పుడూ వ్యతిరేకం కాదని, కానీ అభివృద్ధి పేరుతో పేద, మధ్యతరగతి ప్రజల ఇళ్లను కూల్చడాన్ని మాత్రం తీవ్రంగా వ్యతిరేకిస్తామని స్పష్టం చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన విమర్శలకు కౌంటర్‌గా మాట్లాడిన ఆయన, మూసీ నది హైదరాబాద్ నుంచి కృష్ణానదిలో కలిసే వరకు

2లో..

## ఏపీ హైకోర్టు జడ్జిగా జస్టిస్ లిసా గిల్ ప్రమాణస్వీకారం

### హాజరైన హైకోర్టు న్యాయమూర్తులు, ఉన్నతాధికారులు



**అమరావతి** ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ లీసా గిల్ శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. హైకోర్టులోని మొదటి కోర్టు హాలులో ఉదయం 10.15 నిమిషాలకు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ ఆమెతో ప్రమాణం చేయించారు. పంజాబ్-హర్యానా ఉమ్మడి హైకోర్టు నుంచి బదిలీపై వచ్చిన జస్టిస్ లీసా గిల్ ప్రస్తుతం ఏపీ హైకోర్టులో రెండో అత్యున్నత స్థానంలో కొనసాగుతారు. ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ ఏప్రిల్ 24న పదవీ విరమణ చేయనున్నారు. సుప్రీంకోర్టు కొలీజియం తీసుకున్న నూతన విధానపరమైన నిర్ణయం ప్రకారం కాబోయే సీజే కోర్టు వ్యవహారాలపై ముందే అవగాహన పెంచుకోవడానికి వీలుగా రెండు నెలల ముందే బదిలీ అవ్వాల్సి ఉంటుంది. ఈ క్రమంలో

2లో..

## ప్రయాణికులపై ఫ్యూయల్ ఛార్జ్ భారం


### - ఇండిగో కీలక నిర్ణయం




**న్యూఢిల్లీ** ఇరాన్, అమెరికా-ఇజ్రాయెల్ యుద్ధం ప్రభావం అన్ని రంగాలపై పడింది. పశ్చిమాసియా ఉద్రికతల కారణంగా విమాన ఇంధన ధరలు భారీగా పెరగడంతో ప్రయాణికులపై ఆ భారం పడుతోంది. ఇప్పటికే విమాన ఛార్జీలు పెరగగా, తాజాగా ఫ్యూయల్ ఛార్జీ పేరిట కొత్త ఛార్జీలను వసూలు చేస్తున్నాయి. ఇప్పటికే ఎయిరిండియా టిక్కెట్ ధరలపై సర్‌ఛార్జ్ వేస్తోంది. తాజాగా ఇండిగో ఫ్యూయల్ ఛార్జ్ వసూలు చేయాలని నిర్ణయించింది. ఇండిగో విమానయాన సంస్థ ఫ్యూయల్ సర్‌ఛార్జ్ పేరిట ఒక్కో టిక్కెట్‌పై రూ.425 నుంచి రూ.2,300 వరకు వసూలు చేయనుంది. రేపటి నుంచి ఈ ఛార్జీలు అమల్లోకి వస్తాయని తెలిపింది. ఫ్యూయల్ ఛార్జ్ వసూలు విషయానికి వస్తే, దేశీయ ప్రయాణ టిక్కెట్లపై రూ.425, మధ్యప్రాచ్యం వెళ్లే విమాన టిక్కెట్‌పై రూ.900, ఆగ్నేయాసియా, చైనా, పశ్చిమాసియాకు వెళ్లే విమానాల టిక్కెట్‌పై రూ.1,800, యూరప్ వెళ్లే విమానాల్లో ఒక్కో టిక్కెట్‌పై రూ.2,300 చొప్పున ఫ్యూయల్ ఛార్జీని ఇండిగో వసూలు చేయనుంది. విమానయాన సంస్థల నిర్వహణ వ్యయాల్లో 40 శాతం వరకు ఇంధనం వాటా ఉంటుంది. ఇప్పుడు అంతర్జాతీయంగా ఏటీఎఫ్ ధరలు పెరగడంతో తప్పనిసరి పరిస్థితుల్లో ప్రయాణికులపై కొంత భారం మోపాల్సి వచ్చిందని ఇండిగో విమానయాన సంస్థ తన ప్రకటనలో తెలిపింది.

## మార్కెట్లకు యుద్ధం సెగ

### - కుప్పకూలిన సూచీలు



**న్యూఢిల్లీ** మధ్యప్రాచ్యంలో పెరుగుతున్న ఉద్రిక్తతలు భారత స్టాక్ మార్కెట్లను కుదిపేశాయి. అమెరికా-ఇరాన్ మధ్య యుద్ధం మరింత తీవ్రరూపు దాల్చుతుందన్న భయాలతో ఇన్వెస్టర్లు అమ్మకాలకు తెగబడ్డారు. దీంతో శుక్రవారం ట్రేడింగ్‌లో సూచీలు భారీ నష్టాలతో ముగిశాయి. సెన్సెక్స్ ఏకంగా 1,470.50 పాయింట్లు పతనమై 74,563.92 వద్ద స్థిరపడింది. మరోవైపు నిఫ్టీ 488.05 పాయింట్లు కోల్పోయి 23,151.10 వద్ద ముగిసింది. గ్యాస్ సరఫరాకు అంతరాయం ఏర్పడవచ్చని, ఇంధన ధరలు పెరగొచ్చని ఇన్వెస్టర్లు ఆందోళన చెందడంతో అన్ని రంగాల్లో అమ్మకాల ఒత్తిడి కనిపించింది. మార్కెట్లలో అస్థిరతను సూచించే ఇండియా విక్స్ ఇండెక్స్ 5.23 శాతం పెరిగి 22.65 స్థాయికి చేరింది. బెంచ్‌మార్క్ సూచీలతో పాటు బ్రాడర్ మార్కెట్లు కూడా కుదేలయ్యాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 ఇండెక్స్ 2.62 శాతం, స్మాల్‌క్యాప్ 100 ఇండెక్స్ 2.52 శాతం మేర పతనమయ్యాయి.
రంగాలవారీగా చూస్తే, నిఫ్టీ మెటల్ ఇండెక్స్ ఏకంగా 5 శాతం నష్టపోయింది. పీఎస్‌యూ బ్యాంక్, మీడియా సూచీలు కూడా భారీగా నష్టపోయాయి. సెన్సెక్స్‌లో భారతీ ఎయిర్‌టెల్, హిందుస్థాన్ యూనిలీవర్ మినహా మిగిలిన అన్ని షేర్లు నష్టాల్లోనే ముగిశాయి. ఎల్ అండ్ టీ, టాటా స్టీల్, ఎస్‌బీఐ,

2లో..

## వంటగ్యాస్ కొరత ఆందోళనలు

### - మరోసారి స్పందించిన కేంద్రం



**న్యూఢిల్లీ** ఇరాన్, అమెరికా-ఇజ్రాయెల్ యుద్ధం నేపథ్యంలో దేశంలో వంట గ్యాస్ కొరత ప్రజల్లో ఆందోళన కలిగిస్తోంది. మున్ముందు ధర మరింత పెరుగుతుందనే ఆందోళనతో గృహ వినియోగదారులు గ్యాస్‌ను కొనుగోలు చేయడానికి బారులు తీరుతున్నారు. అసలు, గ్యాస్ దొరుకుతుందా, లేదా అనే భయాలు కూడా ప్రజల్లో ఉన్నాయి. ఈ నేపథ్యంలో

2లో..

## తెలంగాణలో భారీ జీఎస్టీ స్కామ్

### - ఏకంగా రూ.84.15 కోట్ల కుంభకోణం




**హైదరాబాద్** రాష్ట్రంలో భారీ గూడ్స్ అండ్ సర్వీసెస్ ట్యాక్స్ (జీఎస్టీ) కుంభకోణాన్ని తెలంగాణ రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ గుర్తించింది. ఏకంగా రూ.84.15 కోట్ల విలువైన ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ (ఐటీసీ) స్కామ్ జరిగినట్లు వాణిజ్య పన్నుల శాఖ అధికారుల విచారణలో వెల్లడైంది. ఈ కేసులో ప్రధాన నిందితుడు, ఎస్‌కేజీ ట్రేడింగ్ కంపెనీ ప్రొప్రైటర్ సందీప్ కుమార్ గోయల్‌ను జీఎస్టీ అధికారులు అరెస్ట్ చేశారు. నకిలీ ఇన్వాయిస్‌లను సృష్టించిన నిందితుడు సందీప్ కుమార్ గోయల్ ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ తీసుకున్నట్లు విచారణలో గుర్తించారు. అయితే ఈ ఎస్‌కేజీ ట్రేడింగ్ కంపెనీ మాత్రమే కాకుండా సందీప్ కుమార్ గోయల్‌కు సంబంధం ఉన్న ఇతర కంపెనీల్లోనూ అక్రమాలు జరిగినట్లు వెల్లడైంది. ఈ క్రమంలో వాటి రిజిస్ట్రేషన్లను రద్దు చేసిన అధికారులు సందీప్ కుమార్ గోయల్‌ను జ్యుడిషియల్ రిమాండ్‌కు పంపించారు. ఎస్‌కేజీ ట్రేడింగ్ కంపెనీ ద్వారా సందీప్ కుమార్ గోయల్ ఎలాంటి వస్తువులు అమ్మకుండానే కేవలం పేపర్ల మీదే ఇన్‌వాయిస్‌లను తయారు చేసి కోట్ల రూపాయల ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌ను నిబంధనలకు విరుద్ధంగా క్లెయిమ్ చేసినట్లు జీఎస్టీ అధికారులు గుర్తించారు.ఎస్‌కేజీ కంపెనీ ఒక్కటే కాకుండా సందీప్‌తో సంబంధాలు ఉన్న హెచ్‌ఎఫ్‌సీ స్టీల్ ట్యూబ్స్ అండ్ వాల్వ్స్ విజయ్ ఇండస్ట్రియల్ నీడ్స్ ఎల్‌ఎల్‌పీ వంటి ఇతర సంస్థల పేర్లతో కూడా ఇదే రకమైన మోసాలకు పాల్పడినట్లు వెల్లడైంది. ఈ భారీ మోసం బయటికి రావడంతో జీఎస్టీ అధికారులు వెంటనే రంగంలోకి దిగి విచారణ చేశారు. జీఎస్టీ మోసాలకు పాల్పడిన 2 సంస్థల జీఎస్టీ రిజిస్ట్రేషన్లను రద్దు చేస్తూ కీలక నిర్ణయం తీసుకున్నారు. తెలంగాణ జీఎస్టీ చట్టం-2017 కింద నిందితుడు సందీప్ కుమార్‌పై కేసు కూడా నమోదు చేశారు. సందీప్ కుమార్ గోయల్‌ను కోర్టులో హాజరుపరచగా అతనికి జ్యుడీషియల్ కస్టడీ విధిస్తూ జడ్జి ఆదేశాలు ఇచ్చారు. ప్రభుత్వ ఖజానాకు గండికొట్టే ఇలాంటి ఫేక్ ఐటీసీ క్లెయిమ్‌లపై కఠిన చర్యలు తీసుకుంటామని వాణిజ్య పన్నుల శాఖ అధికారులు హెచ్చరించారు. ఎస్‌కేజీ ట్రేడింగ్ కంపెనీ ట్రాన్సాక్షన్లపై సమగ్ర దర్యాప్తు చేపట్టారు. ఫేక్ ఇన్‌వాయిస్‌లను తయారు చేసి మోసాలకు పాల్పడే వారిపై ఎప్పటికప్పుడు నిఘా ఉంటుందని తేల్చి చెప్పారు.

## పదవ తరగతి పరీక్షలకు
# సిద్ధం ఎంఈఓ చంద్రుడు

వెల్దండ మార్చి 13 (అక్షర గళం) వెల్దండ మండల కేంద్రంలో నేటి నుండి పదవ తరగతి పరీక్షలు ప్రారంభం కానున్నాయి అని వెల్దండ మండల విద్యాశాఖాధికారి చంద్రుడు తెలిపారు. పరీక్షల నిర్వహణకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మరియు ఆదర్శ పాఠశాల రెండు కేంద్రాలను ఏర్పాటు చేశామని చెప్పారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 160 మంది, ఆదర్శ పాఠశాలలో 170 మంది విద్యార్థులు,ఈ రెండు పరీక్ష కేంద్రాల్లో మొత్తం 330 మంది విద్యార్థులు హాజరుకానున్నారని తెలిపారు. జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో సూపరింటెండెంట్ గా రవీందర్, డిపార్ట్మెంట్ ఆఫీసర్ గా అమర్ సింగ్, మోడల్ స్కూల్ లో చీఫ్ సూపరింటెండెంట్ గా బాలేశ్వర్, డిపార్ట్మెంట్ ఆఫీసర్ గా శ్రావణ్ బాధ్యతలు నిర్వర్తిస్తారని తెలిపారు. పరీక్షలు రాసే విద్యార్థులకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామని, త్రాగునీరు వంచి అవకాశాలు కల్పించామని, విద్యార్థులందరూ ఒత్తిడి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసి ఉన్నథ ఫలితాలు సాధించాలని కోరారు

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని ఎంపీడీవో ఈసం కృష్ణయ్య




వెల్దండ మార్చి 13 (అక్షర గళం ) నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశాల మేరకు శుక్రవారం ఎంపీడీవో ఈసం కృష్ణయ్య మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. వెల్దండ మండలానికి వివిధ దశల్లో మొత్తం 425 ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని,



అందులో 159 ఇండ్లు స్లాబ్ ,ప్లాస్టింగ్ పూర్తయ్యాయని తెలిపారు. వచ్చేనెల ఏప్రిల్ 20 నుంచి 26 వరకు 75 ఇండ్లు గృహప్రవేశం చేయించుటకు పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, ఇందిరమ్మ కమిటీ సభ్యుల సహకారం తీసుకొని సంబంధిత లబ్ధిదారులను చైతన్య పరచుటకు సూచనలు చేయడం జరిగింది. అలాగే 32 గ్రామాల్లో ఏర్పాటు చేసిన నర్సరీల యందు నాణ్యమైన విత్తనాలు నాటించుటకు, షెడ్ నెట్స్ ఏర్పాటు చేయాలని, వందశాతం ఇంటి టాక్స్ లు వసూలు చేయాలని, ట్రేడ్ లైసెన్సులు పునరుద్ధరణ చేయించాలని తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ లక్ష్మణ్ నాయక్, ఏపీఓ ఈశ్వర్ జీ, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు


## మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాతృమూర్తి మంగమ్మ మృతి విచ్ఛారకరం

### - కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డీ·



**కల్వకుర్తి, మార్చ్ 13(అక్షరగళం):** మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాతృమూర్తి మంగమ్మ మృతి విచ్చారకరమని ఆమె మృతి పట్ల సంతాపం తెలిపి తన ప్రగాఢ సానుభూతిని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం కడ్తాల్ మండల పరిధిలోని చల్లంపల్లిలో మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ను పరామర్శించి తన సానుభూతిని వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా మంగమ్మ చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు ఉన్నారు.

## మృతుని కుటుంబానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహాయం అందజేత



కల్వకుర్తి, మార్చ్ 13(అక్షరగళం): కల్వకుర్తి మండల పరిధిలోని పంజాగుల గ్రామానికి చెందిన దాసరి బుచ్చన్న అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయాన్ని పంజగుల గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా సమాచారం తెలుసుకున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ శుక్రవారం స్థానిక నాయకుల ద్వారా మృతుని కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో దారమోని గణేష్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ వార్డు సభ్యులు ఖాజా, శివ, కృష్ణయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



తెలుగు దినపత్రిక
https://aksharagalam.com
అక్షరగళం
ప్రతి అక్షరం ప్రజల కోసం

# తెలంగాణ రౌండప్

## శనివారం - 14 మార్చి 2026 - పేజీలు

## దమ్మాయిగూడలో ఫార్మసిస్టులకు
# వివిధ రకాల మందులపై అవగాహన సదస్సు

### - డ్రగ్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్





**కీసర,మార్చి 13, (అక్షర గళం) :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కీసర సర్కిల్ -1 దమ్మాయిగూడ డివిజన్ పరిధిలోని వెంకటరమణ కాలనీ కమ్యూనిటీ హాల్ లో నిర్వహించిన మెడికల్ షాప్ నిర్వహిస్తున్న యజమానులకు ఫార్మసిస్టులకు వివిధ రకాల మందులపై అవగాహన సదస్సును నిర్వహించి, తప్పనిసరిగా హోల్ సేల్, రిటైల్ మందులు అమ్మగానే ఎవరెవరికి అమ్ముతున్నాం అనే విషయం మొత్తం కూడా రికార్డులో లేదా రిజిస్టర్ లో, కంప్యూటర్లో బిల్ నెంబర్, ఎప్పటికప్పుడు, హెచ్, హెచ్ 1, ం. దీ మందులు,ఇ డ్రగ్స్ వివిధ షెడ్యూల్ గుర్తించి, చూసుకుంటూ ఎంటర్ చేయాలని ఏరియా డ్రగ్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ ఫార్మసిస్టులకు క్లుప్తంగా అర్థమయ్యేలా తెలియజేశారు. అదేవిధంగా ఇష్టానుసారంగా యాంటిబయాటిక్స్ ను అమ్మ వద్దని, గడువు ముగిసిన మందులను ఎప్పటికప్పుడు వేరు చేయాలని, డాక్టర్ యొక్క ప్రిస్క్రిప్షన్ ఉంటేనే యాంటీబయటిక్స్ మందులను అమ్మాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫార్మసిస్టులు అందరూ కలిసి డ్రగ్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ ను శాలువాతో సత్కరించి ధన్యవాదాలు తెలిపారు.

## ఈసీఐఎల్ సంస్థ నిర్మించిన ప్రీ ఫ్యాబ్రికేటెడ్
# ప్రాథమిక పాఠశాల ప్రారంభించిన మంత్రి సీతక్క







**కాప్రా, మార్చి 13,(అక్షర గళం) :** కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ స్కీం (సి ఎస్ ఆర్) కింద ములుగు జిల్లా ఏటూరు నాగారం మండలం గుర్రాల బావి గ్రామంలో ఈసీఐఎల్ సంస్థ నిర్మించిన ప్రీ ఫ్యాబ్రికేటెడ్ ప్రాథమిక పాఠశాలను మంత్రి సీతక్క ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు.అలాగే లెర్న్ టు రీడ్ ఇంగ్లీష్ కార్యక్రమాన్ని అమలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..అంతర్గత దూర ప్రాంతాల్లో నివసిస్తున్న ఆదివాసీ ప్రజలకు ఉపయోగపడే విధంగా ప్రీ -ఫ్యాబ్రికేటెడ్ పాఠశాలను ఏర్పాటు చేసినందుకు ఈసీఐఎల్ యాజమాన్యాన్ని అభినందించారు. ధనవంతులకు అనేక మార్గాల ద్వారా సహాయం లభిస్తుందని, కాని పేద ప్రజలు మాత్రం ప్రభుత్వ సహాయాన్ని ఆశిస్తూ ఉంటారని ఆమె పేర్కొన్నారు. ప్రజల అంచనాలను నెరవేర్చే విధంగా అధికారులు కృషి చేయాలని ఆమె సూచించారు. అలాగే ములుగు జిల్లాను దత్తత తీసుకుని మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి పెద్ద సంఖ్యలో ప్రజలకు ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవాలని ఈసీఐఎల్ ను కోరారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ఈసీఐఎల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (హెచ్ ఆర్) కమాండర్ సంతోష్ రామస్వామి (రిటైర్డ్), సీఎమ్ఓ, ఇన్చార్జి సిఎస్ఆర్ డాక్టర్ వేణుబాబు,ఈసీఐఎల్ అధికారులు సునీల్ కుమార్,సనత్ కుమార,కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల మౌలిక సదుపాయాల
# బలోపేతానికి ఈసీఐఎల్ కృషి

### - ఈసీఐఎల్ జనరల్ మేనేజర్ జె దినేష్






కాప్రా, మార్చి 13,(అక్షర గళం) : ప్రభుత్వ పాఠశాలలోని మౌలిక సదుపాయాల బలోపేతానికి ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ కృషి చేస్తుందని ఈసీఐఎల్ జనరల్ మేనేజర్ జె దినేష్ అన్నారు. శుక్రవారం మెడ్చల్ ముల్కాజగిరి జిల్లాలోని అన్నోజిగూడలో ఉన్న రాష్ట్రీయ విద్యా కేంద్ర పాఠశాలలో ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్(ఈసీఐఎల్ ) హైదరాబాద్, తమ కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్ ) నిధులతో "రిటైనింగ్ వాల్" నిర్మాణాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈసీఐఎల్ చేపడుతున్న ఉత్తమ పద్ధతులు,సంస్థ అమలు చేస్తున్న సీఎస్ఆర్ కార్యక్రమాలను వివరించారు. విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకొని "రిటైనింగ్ వాల్" నిర్మాణాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు. మంచి విద్య అందించడంతో పాటు విద్యార్థుల భద్రత, భావోద్వేగ ఆరోగ్యం, పోషణ, శారీరక వ్యాయామంపై కూడా పాఠశాల యాజమాన్యం ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన సూచించారు. సమాజంలోని ప్రతి వర్గ ప్రజల సమగ్ర, స్థిరమైన అభివృద్ధికి, అలాగే దేశ ప్రగతికి ఈసీఐఎల్ తన సీఎస్ఆర్ కార్యక్రమాల ద్వారా ఎప్పటికి కట్టుబడి ఉంటుందని అన్నారు. పాఠశాల ట్రస్టీ, ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. విద్యార్థుల భద్రతకు సంబంధించిన ఈ ముఖ్యమైన కార్యక్రమాన్ని చేపట్టినందుకు ఈసీఐఎల్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. తక్కువ ఆర్థిక వనరులు కలిగిన కుటుంబాల నుండి వచ్చిన విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం పాఠశాల యాజమాన్యం నిరంతరం కృషి చేస్తోందని వారు తెలిపారు. విద్యార్థుల ప్రయోజనార్థం పాఠశాలలో మరిన్ని మౌలిక వసతుల అభివృద్ధి కార్యక్రమాలను కూడా చేపట్టాలని వారు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో డా. పి. వేణు బాబు, సీఎంఓ అండ్ ఇన్చార్జ్ సీఎస్ఆర్, సావిక్ బిస్వాస్, సినియర్ డిప్యూటీ జనరల్ మేనేజర్ అండ్ ఇన్చార్జ్ (ఈఎస్డి), ఈసీఐఎల్ ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, ఈసీఎంఎస్ యూనియన్ ప్రతినిధులు, ఈసీఐఎల్ అనుబంధ ఉద్యోగులు పాల్గొన్నారు.

## తిరుపతిలో ఎస్ ఎస్ సి స్పాట్ వాల్యుయేషన్ కోడింగ్ సిస్టమ్‌పై ప్రాంతీయ స్థాయి అవగాహన సదస్సు

- పది పరీక్షల మూల్యాంకనంలో కోడింగ్ విధానం అత్యంత కీలకం......
- పారదర్శకమైన ఫలితాల కోసం కోడింగ్ సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలి...
- ఆర్జేడీ శ్యామ్యూల్....డీఈఓ కేవీఎన్ కుమార్...




**తిరుపతి మార్చి 13.** తిరుపతి జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలు నందు ఎస్ ఎస్ సి ఎ ఏ పీ ఓ ఎస్ ఎస్ పబ్లిక్ పరీక్షలు ? మార్చి 2026 సందర్భంగా స్పాట్ వాల్యుయేషన్ క్యాంప్‌కు సంబంధించిన జోన్ ?4 ప్రాంతీయ స్థాయి ఒక రోజు ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి అతిథులుగా కడప రీజినల్ జాయింట్ డైరెక్టర్ శ్యామూల్ , తిరుపతి జిల్లా విద్యాశాఖ అధికారి కె.వి.ఎన్. కుమార్ , సత్యసాయి జిల్లా విద్యాశాఖాధికారి కృష్ణప్ప పాల్గొన్నారు. ఈ సందర్భంగా రీజినల్ జాయింట్ డైరెక్టర్ శ్యామ్యూల్ మాట్లాడుతూ, ఎస్ఎస్సి స్పాట్ వాల్యుయేషన్ ప్రక్రియలో అమలు చేసే కోడింగ్ సిస్టమ్ అత్యంత కీలకమైనదని తెలిపారు. కోడింగ్ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా ప్రతి కోడింగ్ సిబ్బంది అత్యంత జాగ్రత్తగా విధులు నిర్వర్తించాలని సూచించారు. పరీక్షల మూల్యాంకనం పారదర్శకంగా, సమర్థవంతంగా జరిగేలా అధికారులు నిబంధనలను కచ్చితంగా పాటించాలని ఆయన స్పష్టం చేశారు. అలాగే తిరుపతి జిల్లా విద్యాశాఖ అధికారి కె.వి.ఎన్. కుమార్ మాట్లాడుతూ, స్పాట్ వాల్యుయేషన్‌లో కోడింగ్ సిస్టమ్ సరిగ్గా అమలు కావడం విద్యార్థుల ఫలితాల ఖచ్చితత్వానికి ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. కోడింగ్ సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేసి, నిర్దేశిత విధానాలను కచ్చితంగా పాటించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమానికి ఎనిమిది జిల్లాల నుండి వచ్చిన కోడింగ్ సిబ్బంది హాజరై స్పాట్ వాల్యుయేషన్ విధానాలు, జాగ్రత్తలు మరియు మెళుకువలపై అవగాహన పొందారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా అసిస్టెంట్ కమిషనర్ (పబ్లిక్ ఎగ్జామ్స్) సుధ ,డి వై ఈ ఓ లు, తదితర అధికారులు పాల్గొన్నారు. కార్యక్రమానికి సంబంధించిన అంశాలను సమగ్ర సి ఎం ఓ సురేష్ మరియు వేణుగోపాల్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సిబ్బందికి తెలియజేసి రిసోర్స్ పర్సన్ లుగా వ్యవహరించారు.

## మాజీ డీజీపీ హెచ్ జే దొర కన్నుమూత

**హైదరాబాద్** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ డీజీపీ హెచ్ జే దొర కన్నుమూశారు. గత కొంత కాలంగా ఆయన కిడ్నీ సమస్యతో బాధపడుతున్నారు. శుక్రవారం ఉదయం డయాలసిస్ చేయించుకునేందుకు నిమ్స్ కు వెళ్లారు. తిరిగి ఇంటికి వెళ్లిన తర్వాత ప్రమాదవశాత్తు బాత్రూమ్లో పడిపోయినట్లు తెలుస్తోంది. కుటుంబ సభ్యులు మళ్లీ ఆయన్ను నిమ్స్కు తరలించగా.. చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. ఏపీలోని శ్రీకాకుళం జిల్లాలో 1943లో హెచ్ దొర జన్మించారు. 1965 ఐపీఎస్ బ్యాచ్ ఏపీ క్యాడర్కు చెందిన అధికారి. వివిధ హోదాల్లో పని చేసిన ఆయన.. 1996లో డీజీపీగా పదోన్నతి పొందారు. 2002లో సీఐఎస్ఎఫ్ డీజీగా డిప్యుటేషన్పై వెళ్లారు. పదవీ విరమణ చేసిన తర్వాత కూడా కేంద్ర విజిలెన్స్ కమిషనర్ గా బాధ్యతలు నిర్వర్తించారు.

## ఉత్సహాంగా ముందుకు పోవాలి

టాలీవుడ్ హీరోయిన్ హన్సిక ఇటీవలే తన భర్త సోహైల్తో డివోర్స్ తీసుకున్నారు. నాలుగేళ్ల వివాహం బంధానికి ఇటీవలే ముగింపు పలికిన ఆమె... డివోర్స్ తర్వాత ఫస్ట్ టైం తన ఇన్ స్టాలో పోస్ట్ పెట్టారు. 'చార్దీ కలా...' అంటూ ఓ పంజాబీ పదాన్ని పోస్ట్ చేశారు. దీని అర్థం ఏంటంటే... 'ఎప్పుడూ ఉత్సాహంగా ముందుకు సాగాలి. ప్రతికూల పరిస్థితుల్లోనూ ఆశను కోల్పోవద్దు.' ప్రస్తుతం ఇది వైరల్ అవుతోంది. హన్సిక 2022లో తన ప్రియుడు సోహైల్ను వివాహం చేసుకున్నారు. ఆయనకు ఇది రెండో పెళ్లి కాగా హన్సికకు మొదటి వివాహం. వీరి పెళ్లిని 'లవ్ షాదీ డ్రామా' అనే పేరుతో ఓ డాక్యుమెంటరీ సిరీస్గా కూడా రిలీజ్ చేశారు. పెళ్లైన కొంత కాలం బాగానే ఉన్న ఆ తర్వాత ఇద్దరి మధ్య మనస్పర్థలు రావడంతో దూరంగా ఉన్నారు. పెళ్లి ఫోటోలను హన్సిక డిలీట్ చేయడం, ఇద్దరు కొంత కాలంగా దూరంగా ఉండడంతో డివోర్స్ రూమర్స్ హల్చల్ చేశాయి. ఈ నెల 11న ఫ్యామిలీ కోర్టు వీరికి డివోర్స్ మంజూరు చేసింది.

## టీఆర్పీ రికార్డ్ సృష్టించిన

# మెగాస్టార్ చిత్రం

మెగాస్టార్ చిరంజీవి నటించిన 'మన శంకరవరప్రసాద్ గారు' చిత్రం వెండితెరపై సృష్టించిన సంచలనాలు కొనసాగుతున్నాయి. జీ తెలుగు ఛానెల్లో ప్రసారమైన ఈ సినిమా వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్లో ఏకంగా 14.2 టీఆర్పీ రేటింగ్ను నమోదు చేసి రికార్డు సృష్టించింది. ఫిబ్రవరి 28న ప్రసారమైన ఈ ఫ్యామిలీ ఎంటర్టైనర్కు ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన లభించింది. ఈ భారీ రేటింగ్, మెగాస్టార్ స్టామినా కేవలం థియేటర్లకే పరిమితం కాదని, బుల్లితెరపైనా చెక్కుచెదరలేదని స్పష్టం చేసింది. సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం, బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల సునామీ సృష్టించింది. ప్రముఖ దర్శకుడు అనిల్ రావిపూడి తన మార్క్ కామెడీ, ఎమోషన్స్తో తెరకెక్కించిన ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా రూ.300 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు సాధించి ట్రేడ్ వర్గాలను సైతం ఆశ్చర్యపరిచింది. కామెడీతో పాటు సెంటిమెంట్ను కూడా సమపాళ్లలో మిక్స్ చేయడంలో దర్శకుడు అనిల్ రావిపూడి మరోసారి తన ప్రతిభను చాటుకున్నారు.

## 'థ్యాంక్యూ వెరీమచ్ రేవంతన్న'

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రముఖ సినీ నటుడు అల్లు అర్జున్ 'రేవంతన్న' అని సంబోధించారు. ఈరోజు కోకాపేటలో మల్టీప్లెక్స్ 'అల్లు సినిమాస్'ను ప్రారంభించారు. ఈ సందర్భంగా అల్లు అర్జున్ మాట్లాడుతూ, తమ మల్టీప్లెక్స్ను ప్రారంభించినందుకు 'థ్యాంక్యూ వెరీమచ్ రేవంతన్న' అంటూ ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం సినిమా పరిశ్రమకు మద్దతుగా నిలుస్తోందని అన్నారు. ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుంటూ తన తండ్రి అల్లు అరవింద్ తెలుగు సినిమా పరిశ్రమకు చాలా సేవ చేస్తున్నారని అన్నారు. అల్లు అరవింద్ తెలుగు సినిమాల బాక్సాఫీస్ స్థాయిని పెంచారని కొనియాడారు. అల్లు అరవింద్ తన తండ్రి మాత్రమే కాదని, ఆయన 'ఫాదర్ ఆఫ్ తెలుగు డిజిటల్ ఎరా' అని అన్నారు. తన తండ్రి గర్వపడేలా చేస్తామని అన్నారు.

# చరిత్రలో మొదటిసారి

### - ఎన్నికల కమిషనర్ పై అభిశంసన

భారత ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ను పదవి నుంచి తొలగించాలనే డిమాండ్తో ఇండియా కూటమికి చెందిన 193 మంది ఎంపీలు సంతకాలు చేసిన నోటీసును సిద్ధం చేశారు. ఇందులో లోక్సభకు చెందిన 130 మంది, రాజ్యసభకు చెందిన 63 మంది ఎంపీలు ఉన్నారు. సీఈసీని తొలగించడానికి పార్లమెంటులో నోటీసు ఇవ్వడం దేశ చరిత్రలో ఇదే మొదటిసారి .రాజ్యాంగం ప్రకారం, ఒక ప్రధాన ఎన్నికల కమిషనర్ను తొలగించాలంటే సుప్రీంకోర్టు న్యాయమూర్తిని తొలగించే ప్రక్రియనే అనుసరించాల్సి ఉంటుంది. లోక్సభలో కనీసం 100 మంది సభ్యులు లేదా రాజ్యసభలో కనీసం 50 మంది సభ్యులు సంతకాలు చేసిన నోటీసును ఇస్తేనే ఈ ప్రక్రియ ప్రారంభమవుతుంది. ప్రస్తుతం విపక్షాల వద్ద అవసరమైన సంఖ్య కంటే ఎక్కువ మంది సభ్యుల మద్దతు ఉండటంతో ఈ నోటీసు ప్రాధాన్యత సంతరించుకుంది. ఇండియా కూటమి పార్టీలతో పాటు, ప్రస్తుతం కూటమిలో అధికారికంగా లేని ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీలు కూడా దీనిపై సంతకాలు చేశారు.

## హైడ్రో పవర్ ప్రాజెక్టు జీఓలు

# 2,13,51 రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయాలి

### - ఉద్యోగ ఉపాధ్యాయ నూరు శాతం స్పెషల్ డిఎస్సీ ఇవ్వాలి - ఆదివాసీ గిరిజన సంఘం

**అరకులోయ** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పాడేరు వస్తున్న నేపథ్యంలో ఆదివాసులకు జల సమాధి చేసే హైడ్రో పవర్ ప్రాజెక్ట్ అనుమతులు జీవో 2,13,51 రద్దు చేయాలని ఉద్యోగ ఉపాధ్యాయ నియామక 100% రిజర్వేషన్ పై ఎగ్జిక్యూటివ్ జారీ చేసి ఆదివాసులకు నియామకాలు చేపట్టాలని ఆదివాసీ ప్రత్యక డిఎస్సీ ఇవ్వాలని ఆదివాసీ గిరిజన సంఘం అల్లూరి సీతారామరాజు జిల్లా కమిటీ డిమాండ్ అరకులోయ గిరిజన సంఘం భవనంలో మీడియా సమావేశంలో ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలాదేవ్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా

అనంతగిరి, అరకువేలి,చింతపల్లి,జి కె వీధి, కొయ్యూరు మండలాల పరిధిలో గుజ్జెలి,చిట్టంవలస, పెదకోట,ఎర్రవరం,సీలేరు ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో 6100 మెగావాట్ల కరెంటు ఉత్పత్తి సామర్థ్యంతో హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణం కోసం నవయుగ, అదాని ,శిరిడి సాయి ఎలక్ట్రికల్ కన్స్ట్రక్షన్,మెగా బడా కార్పోరేట్ కంపెనీలకు ఆదివాసుల హక్కులు చట్టాలు ఉల్లంఘిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అప్పగించిందని హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణం జరిగితే 25 పంచాయితీలు 250 గ్రాములు సుమారు 60 వేల మంది ఆదివాసులు వేల ఎకరాల జిరాయితి అటవీ భూములు కాఫీ తోటలు వన్యప్రాణులు జల సమాధి అవుతాయని రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్లు 2,13,51 తక్షణమే రద్దు చేస్తూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి స్పష్టమైన ప్రకటన చేసి ఉత్తర్వులు జారీ చేయాలని మెగా డీఎస్సీలో ఆదివాసీ ప్రాంతాల్లో 100% ఉపాధ్యాయ పోస్టులకు గిరిజనులకు రిజర్వేషన్ అమలు చేస్తామని హామీ ఇచ్చారని నేటికీ స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేయకపోవడం వల్ల మెగా




డీఎస్సీలో సుమారు 4500 ఉపాధ్యాయ పోస్టులు ఆదివాసులు కోల్పోయారని ఒక్క అల్లూరి జిల్లాలోనే 92 శాతం పాధ్యాయ పోస్టులు నాన్ లోకల్ తోనే భర్తీ చేశారని 2026 డీఎస్సీ నిర్వహణకు ప్రభుత్వం సన్నద్ధమవుతున్నా నేపథ్యంలో టెట్ పరీక్షలు కూడా జరిగాయని కానీ నూరు శాతం రిజర్వేషన్ ఉత్తర్వులు జారీ కాకపోవడం వల్ల ఆదివాసుల్లో తీవ్ర నిరసన నిస్పృహ పెరిగిందని 2026 డిఎస్సీలో ఆదివాసీ యువతకు న్యాయం చేయాలనీ ప్రభుత్వం 100% రిజర్వేషన్ అమలుకు తక్షణ ఉత్తర్వులు జారీ చేయాలని, అప్పటి వరకు 5 వ షెడ్యూల్ ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న ఉపాధ్యాయ ఖాళీ పోస్టులను జనరల్ డిఎస్సీలో విలీనం చేయవద్దని ఆదివాసీ ప్రత్యక డిఎస్సీ నోటిపికేషన్ విడుదల చేయాలని పాడేరు వంట్లమామిడి వచ్చే ముందే హైడ్రో పవర్ ప్రాజెక్ట్ జారీ చేసిన జీవోలు 2,13,51 రద్దు చేయాలని ఆదివాసులకు ఉద్యోగ ఉపాధ్యాయ నూరు శాతం రిజర్వేషన్ అమలు చేయాలని ఆదివాసీ ప్రత్యక డిఎస్సీ ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ సమావేశంలో ఆదివాసి గిరిజన సంఘం మండల కార్యదర్శి జి బుజ్జిబాబు మండల ఉపాధ్యక్షులు మాజీ ఎంపిటిసి బురిడీ దశరథ్, పాల్గొన్నారు.

## తిరుమల లడ్డూ..కీలక పిటిషన్‌ను తిరస్కరించిన సుప్రీం

తిరుమల లడ్డూ వివాదంపై దాఖలైన ఒక కీలక పిటిషన్ను విచారించేందుకు సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు నిరాకరించింది. బహిరంగ ప్రకటనలు, పోస్టర్ల ద్వారా తిరుమల లడ్డూ కల్తీ నెయ్యి వివాదంపై దుష్ప్రచారం వ్యాప్తి, రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మానుకు శ్రీనివాస్ దాఖలు చేసిన ఈ పిటిషన్ను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. ఏదైనా ఉంటే సీబీఐ అధికారులకు చెప్పాలని సూచించింది. తిరుమల లడ్డూ వ్యవహారం శాంతి భద్రతలకు విఘాతం కలిగించే స్థాయికి సమస్య వెళ్లిందని పిటిషనర్ తరపు లాయర్ పేర్కొన్నారు.

## దూసుకుపోతున్న చమురు ధరలు

అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధర బ్యారెల్కు వంద డాల్ల మార్కును దాటింది. అంతేకాకుండా, ప్రపంచ బ్యారెల్ ఆయిల్ 200 డాలర్లు అయ్యే పరిస్థితికి సిద్ధంగా ఉండాలని ఇరాన్ తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. దాడుల వల్ల ద్రవ్యోల్బణం మరింత పెరిగే అవకాశం ఉందని నిపుణుల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇది 1970ల నాటి భారీ చమురు సంక్షోభం కంటే భయంకరంగా మారే అవకాశం ఉందని, అందుకే ప్రపంచ దేశాలు తమ దగ్గరర ఉన్న అత్యవసర చమురు నిల్వలను వెంటనే విడుదల చేయాలని అంతర్జాతీయ ఇంధన సంస్థ కోరుతోంది.

# నోరు జారాను అంతే

**హైదరాబాద్,** ప్రముఖ తెలుగు సినీ నటుడు రాజేంద్రప్రసాద్ దివంగత తమిళ నటుడు ఎంజీఆర్పై చేసిన వ్యాఖ్యలకు గాను తమిళ ప్రజలకు క్షమాపణలు చెప్పారు. ఇటీవల ఓ కార్యక్రమంలో తెలుగు నటుడు కాంతారావును ప్రశంసించే క్రమంలో ఎంజీఆర్పై చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదం అయ్యాయి. కాంతారావును చూసి ఎంజీఆర్ భయపడేవారని రాజేంద్రప్రసాద్ అన్నారు. ఈ వ్యాఖ్యలపై విమర్శలు రావడంతో తాను చేసిన వ్యాఖ్యలు పొరపాటేనని రాజేంద్రప్రసాద్ అన్నారు. ఉద్దేశపూర్వకంగా ఆ మాటలు మాట్లాడలేదని, అనుకోకుండా ఆ వ్యాఖ్యలు దొర్లాయని అన్నారు. అందుకు క్షమాపణలు కోరుతున్నట్లు చెప్పారు. ఈ మేరకు తమిళంలో క్షమాపణలు చెబుతూ ఆయన వీడియో విడుదల చేశారు. తమిళ సినిమా ప్రేక్షకుల వలె నేను కూడా ఎంజీఆర్ను దైవంలా భావిస్తానని రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. కాంతారావును ప్రశంసించే క్రమంలో అనుకోకుండా నోరు జారానని అంగీకరించారు. అనుకోకుండా జరిగిన ఈ అంశాన్ని కొందరు పెద్దది చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాను చెన్నై ఫిల్మ్ ఇనిస్టిట్యూట్లో ఉన్న సమయంలో ఎంజీఆర్ ముఖ్యమంత్రిగాఉన్నారని గుర్తు చేసుకున్నారు. తాము నటిస్తుంటే ఆయన వచ్చి చూసేవారని, అలాంటి గొప్ప వ్యక్తి గురించి నేను వ్యతిరేకంగా మాట్లాడగలనా అని అన్నారు. తన వ్యాఖ్యలు ఎవరినైనా బాధించి ఉంటే క్షమించాలని కోరారు. భవిష్యత్తులో ఇలాంటి వ్యాఖ్యలు చేయబోనని స్పష్టం చేశారు.

## ఇఫ్తార్ విందు ఫ్లెక్సీల చింపివేత

**హైదరాబాద్,** భారత్లో రంజాన్ వేడుకలు ఘనంగా జరుపుకునే ప్రాంతాల్లో హైదరాబాద్ ఒకటని తెలిసిందే. సీఎంలు సైతం ఇఫ్తార్ విందు కార్యక్రమాల్లో పాల్గొని మతసామరస్యాన్ని చాటుకుంటారు. కానీ ఇఫ్తార్ వేడుకలపై బీజేపీ నాయకురాలు మాధవీలత తీవ్ర వ్యాఖ్యలు చేశారు. బంజారాహిల్స్లోని విరించి ఆసుపత్రి వద్ద ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఎంఐఎం (ఓఎఓ) నాయకులు ఏర్పాటు చేసిన సామూహిక ఇఫ్తార్ విందు ఫ్లెక్సీలను బీజేపీ నాయకురాలు మాధవీలత స్వయంగా చించివేశారు. ఈ సందర్భంగా ఆమె ఎంఐఎం నాయకత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. కోట్లు ఖర్చు చేస్తూ ధనవంతులు, పెద్ద నాయకుల కోసం ఫంక్షన్ హాళ్లు, ఏసీ గదుల్లో విందులు ఏర్పాటు చేయడం రంజాన్ స్ఫూర్తికి విరుద్ధమని మాధవీలత ఆరోపించారు. నిజమైన ఇఫ్తార్ విందు అంటే కేవలం ధనవంతులకు ఇచ్చేది కాదని, పేదలకు, అనాథ ఆశ్రమాల్లో ఉన్న అభాగ్యులకు అండగా నిలబడాలని మాధవీలత హితవు పలికారు. రంజాన్ పవిత్రత గురించి, ఇఫ్తార్ విందు అసలు ఉద్దేశం గురించి ఎంఐఎం నాయకులు ముందుగా పూర్తిగా తెలుసుకోవాలని మాధవీలత ఎద్దేవా చేశారు. ఇలాంటి ఆడంబరాల కోసం చేసే ఖర్చును పేదల ఆకలి తీర్చడానికి ఉపయోగిస్తే బాగుంటుందని ఆమె అభిప్రాయపడ్డారు. తినడానికి తిండి లేని వారు, నిరుపేదలకు రంజాన్ సమయంలో ఇఫ్తార్ విందు ఇవ్వాలని.. కానీ ఎంఐం నేతలు, ముస్లిం నేతలు ఈ విషయం గ్రహించాలని సూచించారు. ఫ్లెక్సీల చించివేతతో బంజారాహిల్స్ ప్రాంతంలో రాజకీయ సెగలు రాజుకున్నాయి. ఎంఐఎం శ్రేణులు ఈ చర్యను తీవ్రంగా ఖండిస్తుండగా, మాధవీలత చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి. పరిస్థితిని గమనించిన పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తును పర్యవేక్షిస్తున్నారు. దేశంలో అతి సున్నితమైన ప్రాంతాల్లో హైదరాబాద్ ఒకటి. కానీ మహిళా నాయకురాలు చేసిన వ్యాఖ్యలపై ఎంఐఎం నేతలు తీవ్రంగా మండిపడుతున్నారు. అసదుద్దీన్ ఒవైసీ, అక్బరుద్దీన్ ఒవైసీ ఫ్లెక్సీలు ఉన్నాయన్న కారణంగానే ఇఫ్తార్ విందు ఫ్లెక్సీలను చించివేశారని ఎంఐఎం నేతలు ఆరోపించారు.

## కీసరగుట్ట వేద విజ్ఞాన పీఠాన్ని సందర్శించిన టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు

**హైదరాబాద్,** టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు నేడు కీసరగుట్టలోని శ్రీ వేంకటేశ్వర వేద విజ్ఞాన పీఠాన్ని సందర్శించి, అక్కడ కొనసాగుతున్న విద్యాబోధనను పరిశీలించారు. ఛైర్మన్గా బాధ్యతలు చేపట్టిన తర్వాత క్షేత్రస్థాయిలోవేద విద్యా సంస్థలను సందర్శిస్తున్న ఆయనకు వేద పండితులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆయన, వేద పాఠశాల చరిత్ర, ప్రస్తుత పరిస్థితులపై ఆరా తీశారు. పాఠశాల ప్రిన్సిపాల్ గూడ శ్రీనివాస శర్మతో మాట్లాడిన ఛైర్మన్, ప్రస్తుతం ఇక్కడ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల వివరాలను, వారికి అందుతున్న వసతులను అడిగి తెలుసుకున్నారు. పురాతన వేద సంపదను కాపాడుకోవడంలో వేద పాఠశాలల పాత్ర కీలకమని పేర్కొంటూ, భవిష్యత్తులో విద్యార్థుల సంఖ్యను మరింత పెంచేందుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

# పెళ్లిళ్లపై గ్యాస్ ప్రభావం

**హైదరాబాద్,** పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధం ప్రభావం ఇప్పుడు దేశీయంగా శుభకార్యాలపై తీవ్రంగా పడుతోంది. అంతర్జాతీయంగా సరఫరా నిలిచిపోవడంతో ఎల్పీజీ గ్యాస్కు తీవ్ర కొరత ఏర్పడింది. దీంతో ఈ నెల 18 నుంచి మొదలుకానున్న పెళ్లిళ్ల సీజన్పై నీలినీడలు కమ్ముకున్నాయి. ఇప్పటికే వేడుకలకు ఏర్పాట్లు చేసుకున్న కుటుంబాలు, అతిథులకు భోజనాలు ఎలా పెట్టాలో తెలియక ఆందోళన చెందుతున్నాయి. హైదరాబాద్లో పరిస్థితి మరింత తీవ్రంగా ఉంది. కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల బుకింగ్లు దాదాపుగా నిలిచిపోయాయి. గ్యాస్ అందుబాటులో లేక నగరంలోని చాలా హోటళ్లు, రెస్టారెంట్లు ఇప్పటికే మూతపడ్డాయి. దీని ప్రభావం నేరుగా క్యాటరింగ్ రంగంపై పడింది. భారీ ఆర్డర్లు తీసుకున్న నిర్వాహకులు, గ్యాస్ లేకుండా వంటలు చేయడం సాధ్యం కాదని చేతులెత్తేస్తున్నారు. తీసుకున్న అడ్వాన్సులను సైతం తిరిగి ఇచ్చేస్తున్నారు. మార్చి 18 నుంచి మే వరకు పెళ్లిళ్లకు అధికంగా ముహూర్తాలు ఉన్నాయి. కేవలం ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోనే సుమారు 15 వేల వివాహాలు జరగవచ్చని ఒక అంచనా. నగర శివార్లలోని ఫంక్షన్ హాళ్లు, రిసార్టులు జూన్ వరకు బుక్ అయిపోయాయి. అయితే, గ్యాస్ కొరతతో ఇప్పుడు పెళ్లిళ్లు జరపాలా లేక వాయిదా వేసుకోవాలా అని చాలా కుటుంబాలు పునరాలోచనలో పడ్డాయి. ఈ సంక్షోభం కేవలం పెళ్లిళ్లకే పరిమితం కాలేదు.

ఈ సీజన్ను నమ్ముకుని జీవించే వేలాది మంది ఉపాధిని దెబ్బతీస్తోంది. క్యాటరింగ్ సిబ్బందితో పాటు పురోహితులు, ఫొటోగ్రాఫర్లు, డెకరేటర్లు, బ్యాండ్ మేళం వంటి ఎన్నో అనుబంధ రంగాల వారికి పని లేకుండా పోయే ప్రమాదం ఏర్పడింది. పశ్చిమాసియా నుంచి చమురు, గ్యాస్ దిగుమతులు నిలిచిపోవడమే ఈ సంక్షోభానికి ప్రధాన కారణమని, యుద్ధం ఇలాగే కొనసాగితే నిత్యావసరాల ధరలు కూడా పెరగొచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. గ్యాస్ కొరత లేదు.. వదంతులు నమ్మొద్దు: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితెలంగాణలో గ్యాస్ సిలిండర్ల కొరత ఉందంటూ వస్తున్న వదంతులపై రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టత ఇచ్చారు. రాష్ట్రంలో గ్యాస్కు ఎలాంటి కొరత లేదని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన భరోసా ఇచ్చారు. గ్యాస్ కొరతపై నెలకొన్న అపోహల నేపథ్యంలో మంత్రి ఇవాళ సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, కలెక్టర్లు, పౌరసరఫరాల శాఖ అధికారులు, ఆయిల్ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు. రాష్ట్రంలో గ్యాస్ నిల్వలు, సరఫరా పరిస్థితిపై మంత్రి కూలంకషంగా సమీక్షించారు. ప్రజల్లో నెలకొన్న గందరగోళాన్ని తొలగించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. గ్యాస్ సిలిండర్లను బ్లాక్ మార్కెట్కు తరలించినా, కృత్రిమ కొరత సృష్టించినా కఠిన చర్యలు తప్పవని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠినంగా వ్యవహరించాలని కలెక్టర్లు, ఎస్పీలు, పోలీసు కమిషనర్లకు ఆదేశాలు జారీ చేశారు.

గృహ వినియోగదారులతో పాటు ఆసుపత్రులు, ప్రభుత్వ హాస్టళ్లకు సరిపడా గ్యాస్ సరఫరా అయ్యేలా చూడాలని అధికారులకు సూచించారు. ఎక్కడా ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్పష్టం చేశారు.
**గ్యాస్ గౌడన్ల వద్ద జనాలు** ఇరాన్, అమెరికా-ఇజ్రాయెల్ యుద్ధం నేపథ్యంలో దేశవ్యాప్తంగా ఎల్పీజీ కొరత వినియోగదారులను ఆందోళనకు గురిచేస్తోంది. ఇప్పటికే బెంగళూరు, ముంబై, ఢిల్లీ, హైదరాబాద్ తదితర నగరాల్లో వాణిజ్య సిలిండర్ల కొరత కారణంగా హోటళ్లు, రెస్టారెంట్లు తాత్కాలికంగా మూతపడ్డాయి. వంట గ్యాస్ కొరత కారణంగా గృహ వినియోగదారులు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వంట గ్యాస్ ఇళ్ల వరకు రావడానికి రోజుల సమయం పడుతుండటంతో వినియోగదారులు వివిధ ప్రాంతాల్లో గ్యాస్ గోడౌన్ల వద్దకు వచ్చి క్యూ కడుతున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరులో, జనగాం జిల్లా రఘునాథపల్లిలో వంట గ్యాస్ కోసం ప్రజలు సిలిండర్లతో బారులు తీరారు. మూడు రోజుల క్రితం గ్యాస్ బుక్ చేసుకున్నప్పటికీ రాలేదని వరుసలో నిలబడిన వినియోగదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# అలా కాదు..

## ఉరి ఇలా వేసుకోవాలని ప్రేరేపించిన భర్త

**కడప** కడప జిల్లా రాజంపేటలో సభ్య సమాజం తలదించుకునే దారుణ ఘటన జరిగింది. భార్యాభర్తల మధ్య చెలరేగిన గొడవలు ఒక నిండు ప్రాణాన్ని బలిగొన్నాయి. భార్య ఆత్మహత్య చేసుకునే ప్రయత్నం చేస్తుంటే ఆపి, సర్దిచెప్పాల్సిన భర్తే ఆమెకు అందుకు మరింతగా ప్రేరేపించాడు. ఉరి అలా కాదు ఇలా వేసుకోవాలంటూ భార్యకు సూచనలు చేస్తూ తన మొబైల్లో వీడియో కూడా రికార్డు చేశాడు. భర్త పైశాచిక ఆనందానికి ఓ వివాహిత ప్రాణాలు కోల్పోయింది. రాజంపేట కొత్త బోయిన్పల్లిలో నివాసం ఉంటున్న శ్రీరామ్ శ్రీనివాసులు రైల్వే శాఖలో లోకో పైలట్గా పనిచేస్తున్నారు. గత కొంతకాలంగా ఆయనకు, భార్య కృష్ణవేణికి మధ్య గొడవలు ఏదో విషయంపై గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో గురువారం ఉదయం మరోసారి గొడవ జరగడంతో ఇక వేధింపులు తట్టుకోలేక భార్య కృష్ణవేణి ఆత్మహత్యకు ప్రయత్నించింది. అయితే, ప్రాణాపాయ స్థితిలో ఉన్న భార్యను కాపాడాల్సింది పోయి, భర్త శ్రీనివాసులు అత్యంత పైశాచికంగా వ్యవహరించాడు. ఆమె ఉరి వేసుకుంటున్న దృశ్యాన్ని కిటికీ బయట నిలబడి తన సెల్ ఫోన్లో వీడియో రికార్డ్ చేశాడు. అంతటితో ఆగకుండా ఉరి అలా కాదు.. ఇలా వేసుకోవాలి అంటూ ఆమెకు సూచనలు చేస్తూ, నవ్వుతూ ఆ తతంగాన్ని ఫోన్లో వీడియో రికార్డ్ చేయడం స్థానికులనుగ్భ్రాంతికి గురిచేసింది. ఆయన ప్రవర్తన చూసి స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని తలుపులు పగులగొట్టి చూడగా, అప్పటికే కృష్ణవేణి మృతి చెంది ఉంది. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. నిందితుడు శ్రీనివాసులను రాజంపేట పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. అసలు ఆ వీడియో తీయడం వెనుక ఉద్దేశం ఏమిటి? ఆయన ఉద్దేశపూర్వకంగానే ఆత్మహత్యకు ప్రేరేపించాడా? అనే కోణంలో దర్యాప్తు కొనసాగుతోంది. నిందితుడికి కఠిన శిక్ష పడాలని బాధితురాలి బంధువులు, స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

అక్షరగళం



# బద్వేల్ టిడిపి ఇన్చార్జి ఇక లాంచనమే

**- డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డికి టిడిపి ఇన్చార్జి ఖాయం?**

**- ఇంచార్జ్ పదవి ఇచ్చేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దాదాపు నిర్ణయం**

**బద్వేలు** మాజీ మంత్రి దివంగత వీరారెడ్డి కుటుంబం నుంచి పగ్గాలు పోయినట్లే ?బద్వేలు ఉదయం ప్రతినిధిబద్వేలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జిగా డీసీసీబీ చైర్మన్ మంజూరు సూర్యనారాయణ రెడ్డి ఇక లాంచనమే అని చెప్పాలి సూర్యనారాయణ రెడ్డికి బద్వేల్ టిడిపి పగ్గాలు ఇచ్చేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర విద్య శాఖ మంత్రి నారా లోకేష్ దాదాపు ఒక నిర్ణయానికి వచ్చినట్లు విశ్వసనీయ సమాచారం. గడచిన ఐదు అసెంబ్లీ ఎన్నికల్లో బద్వేల్ అసెంబ్లీలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు ఓడిపోవడం జరిగింది ఇప్పటి బద్వేలు టిడిపి ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే విజయమ్మ పార్టీ సమన్వయకర్త విజయమ్మ కుమారుడు రితేష్ రెడ్డి నియోజకవర్గంలో పార్టీని నడిపించడంలో చాలావరకు విఫలమయ్యారని అధిష్టానం గుర్తించింది తాజాగా గత శనివారం జరిగిన ముఖ్యమంత్రి సమావేశానికి కడప జిల్లా నుండి అందరూ ఎమ్మెల్యేలు పార్టీ ఇన్చార్జిలు హాజరయ్యారు కానీ బద్వేల్ నుంచి విజయమ్మ రితీష్ రెడ్డిలు హాజరు కాలేదు కారణం వారికి పిలుపు లేకపోవడమే సమావేశం జరుగుతున్న విషయం కూడా వారికి తెలియలేదు విజయమ్మ ఆమె తండ్రి దివంగత మాజీ మంత్రి వీరారెడ్డి మృతి చెందిన తర్వాత జరిగిన ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించారు ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధించలేకపోయింది ఒకప్పుడు బద్వేలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా ఉంది వీరారెడ్డి మృతి చెందిన తర్వాత ఆ వైభవం లేకుండా పోయింది 2009 నుంచి బద్వేలు అసెంబ్లీ రిజర్వ్ అయింది రిజర్వ్ అయిన తర్వాత తాజాగా 2024 ఎన్నికల వరకు తెలుగుదేశం పార్టీ ఓడిపోతూనే వస్తుంది 2024ఎన్నికల్లో మాజీ ఇరిగేషన్ అధికారి రోశన్న బిజెపి అభ్యర్థిగా పోటీ చేశారు తెలుగుదేశం పార్టీ జనసేన బిజెపి ఆయనకు పూర్తి మద్దతు ఇచ్చిన ఫలితం లేకుండా పోయింది 2024 ఎన్నికల్లో కూటమి హావ రాష్ట్రమంతా వీచిన బద్వేల్ లో మాత్రం వైసీపీ అభ్యర్థి విజయం సాధించారు కడప జిల్లాలో వైసిపి పాగా వేయకుండా చూడాలని ముఖ్యమంత్రి గట్టిగా నిర్ణయించారు అందులో భాగంగా బద్వేల్ లో టిడిపి ఇంచార్జ్ మార్పు కోసం ముఖ్యమంత్రి నిర్ణయించినట్లు తెలిసింది బద్వేలు నియోజకవర్గంలోని అట్లూరు మండలం వేములూరు గ్రామానికి చెందిన ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ ప్రస్తుత డీసీసీబీ చైర్మన్మంచూరు సూర్య నారాయణ రెడ్డి ని బద్వేలు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జిగా నియమించేందుకు అధిష్టానం నిర్ణయించినట్లు సమాచారం శనివారం జరిగిన కడప జిల్లా పార్టీ ఎమ్మెల్యేల వద్ద బద్వేలు నియోజకవర్గ విషయంపై ప్రత్యేకంగా మాట్లాడినట్లు సమాచారం క ఇది ఇలా ఉండగా సూర్యనారాయణ రెడ్డికి డీసీసీబీ చైర్మన్ పదవి రావడంలో మాజీ ఎమ్మెల్యే విజయమ్మ ఆమె కుమారుడు రితీష్ రెడ్డి ప్రమేయం ఏమాత్రం లేదని పార్టీలోని వారు చెపుతుంటారు ప్రస్తుతం పార్టీ సమన్వయకర్త రితీష్ రెడ్డి పార్టీ నడిపించడంలో విఫలమయ్యారని ఆరోపణలు ఉన్నాయి అంతేకాక వైసీపీలోని చాలామందితో ఆయనకు మంచి సంబంధం ఉన్నట్లు అధిష్టానానికి లెక్కలేనన్ని ఫిర్యాదులు అందాయి ఇది కూడా మైనస్ గా మారింది నియోజకవర్గంలోని గ్రూపులు కట్టడి చేయడంలో రితీష్ రెడ్డి విఫలమైనట్లు పార్టీ అధిష్టానం గుర్తించింది అందుకే శనివారం జరిగిన సమావేశానికి విజయమ్మ రెడ్డిలకు రాలేదు.సూర్యనారాయణరెడ్డి విజయమ్మ రితీష్ రెడ్డిలమధ్య గత ఏడు నెలలుగా తగాదాలు ఉన్నాయిరోజురోజుకు ఈ విభేదాలు మరింతగా పెరిగిపోయాయి ఈ నేపథ్యంలో టిడిపి ఇన్చార్జిగా సూర్యనారాయణ రెడ్డికి అవకాశం ఇవ్వాలని పార్టీ అధిష్టానం దాదాపుగా ఒక నిర్ణయానికి వచ్చింది. ఇక్కడ ఒక విషయం చెప్పాలి దివంగత మంత్రి వీరారెడ్డి పార్టీకి ఎంతో సేవలందించారు బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీకి



కంచుకోటగా చేశారు ఆయన చనిపోయిన తర్వాత ఆ వైభవం ఇప్పుడు లేకుండా పోయింది. బద్వేల్ నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ వరుసగా ఓడిపోవడం పార్టీ అధిష్టానం చాలా సీరియస్ గా తీసుకుంది. అందులో భాగంగానే పార్టీ ఇన్చార్జి మార్చాలని నిర్ణయించారు. డీసీసీబీ చైర్మన్ మంజూరు సూర్యనారాయణ రెడ్డి కి ఇంచార్జ్ పగ్గాలు ఇచ్చేందుకు అధిష్టానం దాదాపుగా నిర్ణయించింది మృదు స్వభావి అందర్నీ కలుపుకు వెళ్లే సూర్యనారాయణ రెడ్డి అయితేనే బద్వేల్ నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీకి న్యాయం జరుగుతుందని అధిష్టానం నిర్ణయించింది ఇంచార్జ్ పగ్గాలు చ చేపట్టేందుకు సూర్యనారాయణ రెడ్డి సుముఖంగా ఉన్నారు.

# జీవితాన్ని తగ్గించే 18 చెడు అలవాట్లు

**- డాక్టర్. వి. శ్రావణ్ కుమార్ మెడికేర్ హాస్పిటల్ హుస్నాబాద్ రోడ్ కోహెడ**



**కోహెడ** సిద్దిపేట జిల్లా కోహెడ మండలం కోహెడ గ్రామ నివాసి డాక్టర్.వి.శ్రావణ్ కుమార్ మెడి కేర్ హాస్పిటల్ హుస్నాబాద్ రోడ్ కోహెడ మాట్లాడుతూ మన ఆరోగ్యం మరియు ఆయుష్షు మన జీవనశైలిపై చాలా వరకు ఆధారపడి ఉంటుంది.చిన్నగా కనిపించే కొన్ని చెడు అలవాట్లు క్రమంగా మన ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి.వాటిని ఎక్కువ కాలం కొనసాగిస్తే గుండె, మెదడు, జీర్ణక్రియ వంటి అనేక అవయవాలపై ప్రభావం పడుతుంది.అందుకే ఆరోగ్యానికి హానికరమైన అలవాట్లను ముందుగానే గుర్తించడం చాలా ముఖ్యం:వాటిని మార్చుకోవడం ద్వారా మన జీవితం ఆరోగ్యంగా మరియు దీర్ఘకాలం కొనసాగుతుంది.ఇప్పుడు జీవితాన్ని తగ్గించే కొన్ని ముఖ్యమైన అలవాట్ల గురించి తెలుసుకుందాం:రోజూ 6 గంటల కంటే తక్కువ నిద్రపోవడం:రోజుకు సరిపడా నిద్ర లేకపోతే శరీరం అలసటకు గురవుతుంది.మెదడు విశ్రాంతి పొందకపోవడం వల్ల ఆలోచనా శక్తి తగ్గుతుంది.ఇది గుండె జబ్బులు మరియు రక్తపోటు ప్రమాదాన్ని పెంచుతుంది.హార్మోన్ల అసమతుల్యత కూడా కలుగుతుంది.రోగనిరోధక శక్తి బలహీనపడుతుంది.దీని వల్ల చిన్న చిన్న వ్యాధులు కూడా త్వరగా వస్తాయి.ప్రతి రోజు కనీసం 7–8 గంటలు నిద్రపోవడం అవసరం.ప్రతిరోజూ జంక్ ఫుడ్ తినడం:జంక్ ఫుడ్‌లో అధిక కొవ్వు, ఉప్పు మరియు చక్కెర ఉంటుంది.ఇవి శరీరంలో కొవ్వును పెంచి ఊబకాయం కలిగిస్తాయి.గుండె జబ్బులు వచ్చే ప్రమాదం పెరుగుతుంది.జీర్ణక్రియ కూడా సరిగా ఉండదు.విటమిన్లు మరియు పోషకాలు శరీరానికి తక్కువగా అందుతాయి.దీని వల్ల శక్తి తగ్గుతుంది.ఇంట్లో తయారైన ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం మంచిది అని.. డాక్టర్. వి. శ్రావణ్ కుమార్ మెడికేర్ హాస్పిటల్ హుస్నాబాద్ రోడ్ కోహెడ అన్నారు.చిన్న విషయాలకు ఎక్కువగా ఆందోళన చెందడం:చిన్న విషయాలను కూడా పెద్ద సమస్యలుగా భావించడం ఒత్తిడిని పెంచుతుంది,మానసిక ఆరోగ్యం దెబ్బతింటుంది,రక్తపోటు పెరిగే అవకాశం ఉంటుంది,నిద్రలేమి సమస్య కూడా వస్తుంది,మనసు ఎప్పుడూ ప్రశాంతంగా ఉండదు.శరీరంలో హార్మోన్ల సమతుల్యత కూడా మారుతుంది.సానుకూల ఆలోచనలు అలవాటు చేసుకోవాలి.ధూమపానం చేయడం:సిగరెట్ లేదా ఇతర ధూమపానం అలవాట్లు ఊపిరితిత్తులను తీవ్రంగా దెబ్బతీస్తాయి,ఫెఫుసు క్యాన్సర్ వచ్చే ప్రమాదం పెరుగుతుంది.గుండె సంబంధిత వ్యాధులు కూడా రావచ్చు.రక్తప్రసరణ సరిగా జరగదు. శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు కలుగుతాయి. ఇది జీవితకాలాన్ని తగ్గిస్తుంది.ధూమపానం పూర్తిగా మానడం అత్యంత మంచిది.అధికంగా మద్యం సేవించడం:మద్యం ఎక్కువగా తాగడం కాలేయాన్ని దెబ్బతీస్తుంది,లివర్ సిరోసిస్ వంటి వ్యాధులు రావచ్చు.గుండె మరియు మెదడుపై కూడా ప్రభావం పడుతుంది. మనసు మరియు ప్రవర్తనలో మార్పులు వస్తాయి.శరీరానికి అవసరమైన పోషకాలు తగ్గుతాయి.ఇది అనేక ప్రమాదాలకు దారితీస్తుంది.మద్యం సేవించడం తగ్గించడం లేదా పూర్తిగా మానడం మంచిది.కోపాన్ని ఎక్కువగా పట్టుకోవడం:ఎప్పుడూ కోపంగా ఉండడం ఆరోగ్యానికి హానికరం.ఇది రక్తపోటును పెంచుతుంది,మనసులో ఒత్తిడి పెరుగుతుంది.సంబంధాలు కూడా దెబ్బతింటాయి.గుండెపై కూడా ప్రభావం పడుతుంది,మనసు ప్రశాంతంగా ఉండదు,క్షమించడం నేర్చుకోవడం ఆరోగ్యానికి మంచిది.ఎక్కువసేపు కూర్చోవడం: రోజంతా కూర్చునే అలవాటు శరీరానికి మంచిది కాదు.ఇది ఊబకాయం ప్రమాదాన్ని పెంచుతుంది.రక్తప్రసరణ సరిగా జరగదు.గుండె సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుంది.కాళ్లలో నొప్పి మరియు వెన్నునొప్పి వస్తాయి.శక్తి తగ్గిపోతుంది.ప్రతి గంటకు కొంతసేపు నడవడం మంచిది.ఆరోగ్య పరీక్షలను నిర్లక్ష్యం చేయడం:నియమిత ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం చాలా అవసరం.అవి వ్యాధులను ముందుగానే గుర్తించడానికి సహాయపడతాయి.పరీక్షలు చేయించుకోకపోతే సమస్యలు ఆలస్యంగా తెలుస్తాయి.ఇది చికిత్సను కష్టతరం చేస్తుంది.డయాబెటిస్, బీపీ వంటి వ్యాధులు దాచుకుని ఉండవచ్చు.సమయానికి పరీక్షలు చేయించుకుంటే ప్రమాదం తగ్గుతుంది.ప్రతి సంవత్సరం కనీసం ఒకసారి పరీక్షలు చేయించాలి.ఆకలి లేకపోయినా ఎక్కువగా తినడం:అవసరం లేకపోయినా తినడం శరీరానికి హానికరం. ఇది ఊబకాయం సమస్యకు దారితీస్తుంది.జీర్ణక్రియపై కూడా ప్రభావం పడుతుంది.చక్కెర మరియు కొవ్వు స్థాయిలు పెరుగుతాయి.గుండె జబ్బులు వచ్చే ప్రమాదం పెరుగుతుంది.ఆహారం నియంత్రణ చాలా ముఖ్యం.ఆకలి ఉన్నప్పుడు మాత్రమే తినాలి.మానసిక ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయడం:మనసు ఆరోగ్యంగా ఉండటం కూడా చాలా ముఖ్యం.ఒత్తిడి, డిప్రెషన్ వంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకూడదు.ఇవి శరీర ఆరోగ్యంపైనా ప్రభావం చూపుతాయి.నిద్రలేమి సమస్యలు వస్తాయి.జీవితంపై ఆసక్తి తగ్గిపోతుంది.సమయానికి సహాయం తీసుకోవడం అవసరం.ధ్యానం మరియు వ్యాయామం సహాయపడతాయి.రోజంతా నీరు తక్కువగా తాగడం:శరీరానికి సరిపడా నీరు అవసరం.నీరు తక్కువగా తాగితే డీహైడ్రేషన్ వస్తుంది.శక్తి తగ్గిపోతుంది.జీర్ణక్రియ సరిగా ఉండదు.చర్మం పొడిగా మారుతుంది.కిడ్నీలపై కూడా ప్రభావం పడుతుంది.రోజుకు సరిపడా నీరు తాగాలి.చెడు వ్యక్తులతో ఎక్కువ సమయం గడపడం:నెగటివ్ ఆలోచనలు ఉన్న వ్యక్తులతో ఉండటం మనసుపై ప్రభావం చూపుతుంది.మనలో కూడా నిరుత్సాహం పెరుగుతుంది.ఆత్మవిశ్వాసం తగ్గిపోతుంది. ఒత్తిడి పెరుగుతుంది.జీవితంపై దృష్టి మారుతుంది.సానుకూల వ్యక్తులతో ఉండటం మంచిది.అది మనసుకు ఆనందాన్ని ఇస్తుంది.దీర్ఘకాల నొప్పులను పట్టించుకోకపోవడం:శరీరంలో నొప్పి ఎక్కువకాలం ఉంటే నిర్లక్ష్యం చేయకూడదు,అది పెద్ద వ్యాధికి సంకేతం కావచ్చు.ముందుగా గుర్తిస్తే చికిత్స సులభం.ఆలస్యం చేస్తే సమస్య పెరుగుతుంది.జీవనశైలిపై కూడా ప్రభావం పడుతుంది.వైద్యుడిని సంప్రదించడం అవసరం.సమయానికి చికిత్స తీసుకోవాలి.తప్పు కూర్చునే విధానం:తప్పు భంగిమలో కూర్చోవడం వెన్నునొప్పికి కారణం అవుతుంది.మెడ మరియు భుజాలకు ఒత్తిడి పెరుగుతుంది.దీర్ఘకాలంలో వెన్నెముకపై ప్రభావం పడుతుంది.శరీర నిర్మాణం కూడా మారుతుంది.శరీరం త్వరగా అలసిపోతుంది.సరైన భంగిమలో కూర్చోవడం అవసరం.ఇది ఆరోగ్యాన్ని కాపాడుతుంది.విశ్రాంతి లేకుండా ఎక్కువగా పని చేయడం:శరీరానికి విశ్రాంతి అవసరం..ఎక్కువ పని ఒత్తిడిని పెంచుతుంది.మెదడు అలసిపోతుంది.నిద్రలేమి సమస్యలు వస్తాయి.గుండెపై కూడా ప్రభావం పడుతుంది.పని మరియు విశ్రాంతి మధ్య సమతుల్యత అవసరం.అప్పుడే ఆరోగ్యం కాపాడబడుతుంది.కాలుష్యానికి ఎక్కువగా గురవడం:కాలుష్యమైన గాలి ఆరోగ్యానికి ప్రమాదకరం.ఇది ఊపిరితిత్తులపై ప్రభావం చూపుతుంది.శ్వాసకోశ సమస్యలు వస్తాయి.అలర్జీలు పెరుగుతాయి.దీర్ఘకాలంలో తీవ్రమైన వ్యాధులు రావచ్చు.అవసరమైనప్పుడు మాస్క్ ఉపయోగించాలి.శుభ్రమైన వాతావరణంలో ఉండటం మంచిది.వ్యాయామం చేయకపోవడం:వ్యాయామం చేయకపోతే శరీరం బలహీనపడుతుంది.ఊబకాయం పెరుగుతుంది.గుండె ఆరోగ్యం దెబ్బతింటుంది.శక్తి తగ్గిపోతుంది.మనసు కూడా అలసిపోతుంది.రోజుకు కనీసం కొంతసేపు వ్యాయామం అవసరం..ఇది శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది.సంతులిత ఆహారం తీసుకోకపోవడం:సంతులిత ఆహారం ఆరోగ్యానికి చాలా అవసరం. పోషకాలు తక్కువగా తీసుకుంటే శరీరం బలహీనపడుతుంది.విటమిన్ లోపాలు వస్తాయి. రోగనిరోధక శక్తి తగ్గుతుంది.శక్తి తగ్గిపోతుంది.పండ్లు, కూరగాయలు, ధాన్యాలు తీసుకోవాలి.అప్పుడే ఆరోగ్యం బలంగా ఉంటుంది.మన జీవనశైలిలో ఉన్న చిన్న చిన్న చెడు అలవాట్లు కూడా ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తాయి.వాటిని గుర్తించి మార్చుకోవడం చాలా అవసరం..ఆరోగ్యకరమైన అలవాట్లు పెంచుకుంటే జీవితకాలం పెరుగుతుంది..సమతులిత ఆహారం, వ్యాయామం మరియు మంచి నిద్ర ఆరోగ్యానికి కీలకం.మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుంది..ఇప్పటి నుంచే మంచి అలవాట్లను ప్రారంభించండి. అప్పుడు ఆరోగ్యకరమైన మరియు సంతోషకరమైన జీవితం సాధ్యమవుతుంది.. డాక్టర్. వి. శ్రావణ్ కుమార్ మెడికేర్ హాస్పిటల్ హుస్నాబాద్ రోడ్ కోహెడ తెలిపారు.

# అడుసు పాలెం జగనన్న లేఅవుట్లో పేదల ఇళ్లపై కాలువ వేటు

**- రేణిగుంట అడుసు పాలెం జగనన్న లేఅవుట్లో సాగునీటి కాలువ తవ్వకాలపై నిరసన**
**- కాలువ తవ్వకం వల్ల సుమారు 43 ఇళ్లు కోల్పోయే ప్రమాదం....**
**- ఇళ్ల స్థలాల పక్కన కాలువ తీయడంపై కాలనీవాసుల తీవ్ర అభ్యంతరం...**
**- జగనన్న లేఅవుట్ మ్యాప్ లో కాలువ ఉందంటూ న రెవెన్యూ సిబ్బంది...**
**- రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడిందని స్థానికుల ఆవేదన?..**

**రేణిగుంట మార్చి 13** రేణిగుంట మండలం అడుసుపాలెం పరిధిలోని జగనన్న లేఅవుట్‌లో పేదల కలల ఇళ్లపై సాగునీటి కాలువ వేటు పడనుంది. గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో రెవెన్యూ శాఖ ఎంతో ప్రతిష్టాత్మకంగా మంజూరు చేసిన ఈ లేఅవుట్‌లో ప్రస్తుతం సాగునీటి కాలువ తవ్వకం పనులు స్థానికులను తీవ్ర భయాందోళనలకు గురిచేస్తున్నాయి. లేఅవుట్ మ్యాప్‌లో కాలువ ఉందని సాకు చూపుతూ అధికారులు చేపడుతున్న ఈ తవ్వకాల వల్ల సుమారు 43 కుటుంబాలు తమ నిలువనీడను కోల్పోయే ప్రమాదం పొంచి ఉంది.?తమకు కేటాయించిన ఇళ్ల స్థలాల పక్కనే, నిబంధనలకు విరుద్ధంగా కాలువ తీయడంపై కాలనీవాసులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల ఏకపక్ష నిర్ణయం వల్ల నిర్మించుకున్న ఇళ్లు దెబ్బతినడమే కాకుండా, రాకపోకలకు కూడా తీవ్ర అంతరాయం ఏర్పడిందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు పేదలకు ఇళ్ల పట్టాలు ఇచ్చి, మరోవైపు కాలువ తవ్వకాల పేరుతో వారి ఆశలను చిదిమేయడం సరికాదని స్థానికులు మండిపడుతున్నారు.?ఈ కాలువ పనుల వల్ల తమ ఇళ్లకు పగుళ్లు వచ్చే అవకాశం ఉందని, వర్షాకాలంలో నీరు ఇళ్లలోకి వచ్చే ప్రమాదం ఉందని వారు ఆవేదన చెందుతున్నారు. తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి, మ్యాప్‌లో ఉన్న లోపాలను సరిదిద్ది, పేదల ఇళ్లకు నష్టం కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలని డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో ఆందోళనను ఉధృతం చేస్తామని కాలనీవాసులు హెచ్చరిస్తున్నారు





# పదవ తరగతి విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించాలి

**పరీక్షా కేంద్రాల వద్ద మెడికల్ కిట్లు ఏర్పాటు చేయాలి**



**కౌతాళం** మండల కేంద్రంలో 16వ తేదీ నుండి పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు పరీక్షా కేంద్రాల్లో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కౌతాళం మండల విద్యాశాఖ అధికారి శోభారాణి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.ఈరేష్ మండల కార్యదర్శి సాయి వర్మ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు కీలకమైన పదవ తరగతి పరీక్షల సమయంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. ఎండలు పెరుగుతున్న దృష్ట్యా ప్రతి పరీక్షా కేంద్రం వద్ద చల్లని త్రాగునీటి సౌకర్యం కల్పించాలి అలాగే పరీక్షా గదుల్లో విద్యార్థులకు సరిపడా వెలుతురు ఉండాలని, ఫ్యాన్లు తిరిగేలా విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని కోరారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్ మరియు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలి.పరీక్షల సమయంలో విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికాకుండా, ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాసేలా విద్యాశాఖ చర్యలు తీసుకోవాలని,గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థుల కోసం పరీక్షా సమయాలకు అనుగుణంగా అదనపు బస్సు సర్వీసులు నడపాలి వారు విజ్ఞప్తి చేశారు.విద్యార్థులకు మెరుగైన సౌకర్యం కల్పించలేని పక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు అనిమేష్ నాయకులు రాము తేజు పాల్గొన్నారు.స్పందించిన మండల విద్యాశాఖ అధికారికౌతాళం మండలంలో 5 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామని ప్రతి పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు సరిపడా బెంచీలు కుర్చీలు ఏర్పాటు చేస్తున్నామని, పరీక్ష గదులలో ఫ్యాన్లు లైట్ల తో పాటు విద్యార్థులకు మౌలిక సదుపాయాలు మరియు పరీక్ష కేంద్రాలలో ప్రథమ చికిత్సల కొరకు సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు.

## సమాజంలో నిర్ణయాత్మక శక్తిగా

# ఆర్యవైశ్యులు

**- 22న వాసవి మాత పారాయణం**

**హైదరాబాద్** ఆర్యవైశ్యులు రాజకీయాలను, జయాపజయాలను ప్రభావితం చేయగల నిర్ణయాత్మక శక్తులని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. వారు రాజకీయాల్లో ఎదగాలని ఆకాంక్షించారు. తెలంగాణ ఆర్య వైశ్య కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఆర్యవైశ్య వెల్ఫేర్ అసోసియేషన్ సహకారంతో వాసవి మహాశక్తి మహోత్సవం పేరిట ‘వాసవి మాత పారాయణం’ ఈనెల 22న హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించనున్నారు. 21 వేల పైచిలుకు భక్తులతో నిర్వహించే ఈ కార్యక్రమం గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ ఎక్కనుంది. వాసవి మాత పారాయణం కార్యక్రమా నికి సంబంధించిన ముందస్తు పరిచయ కార్యక్రమం బంజారాహిల్స్‌లోని ఓ హోటల్లో జరిగింది. మంత్రి వాకిటి శ్రీహరి ముఖ్యఅతిథిగా పాల్గొని కార్యక్రమం లోగో, పోస్టర్ను ఆవిష్కరించారు. ఐఅండ్పీఆర్ కమిషనర్ సీహెచ్ ప్రియాంక మాట్లాడుతూ.. వాసవి మహాశక్తి మహోత్సవం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. తెలంగాణ ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత గుప్తా మాట్లాడుతూ.. 21 వేల మందితో నిర్వహించే సామూహిక పారాయణానికి వైశ్యులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. పారాయణంలో దాదాపు 35 వేల మంది పాల్గొంటారని అంచనా వేస్తున్నామని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా టీవీల్లో దాదాపు 25 వేల మందికి పైగా వీక్షకులు పాల్గొంటారని తెలిపారు.

# ముగ్గురు మైనర్ బాలికలపై లైంగిక దాడి

**- మైనర్ బాలుడి కీచకం**

**నాగర్ కర్నూలు** ప్రేమ పేరుతో పలువురు మైనర్ బాలికలను మోసం చేసి అఘాయిత్యాలకు ఇంటర్ ఫస్ట్ ఇయర్ విద్యార్థి పాల్పడ్డాడు. అఘాయిత్యాలను ఫోన్లో చిత్రీకరణ.. డబ్బు ఇవ్వాలని లేదంటే ఆ దృశ్యాలను సోషల్ మీడియాలో పోస్టు చేస్తానని, వారి తల్లిదండ్రులకు కూడా పంపిస్తానని బెదిరింపులకు గురి చేసారు. కొత్తపల్లి, నాగర్ కర్నూల్, వనపర్తికి చెందిన ముగ్గురు తోటి ఇంటర్ బాలికలను ప్రేమ పేరుతో కీచకుడు లోబర్చుకున్నాడు. ఓ మైనర్ బాలిక గర్భం దాల్చగా.. కొల్లాపూర్లోని సాయి కృప ఆసుపత్రిలో ఆమెకు అబార్షన్ చేయించారు.

ఈ ఘటన నాగర్ కర్నూల్ జిల్లాలో జరిగింది. విద్యార్థి ఆగడాలను భరించలేక బాధితుల్లో ఓ విద్యార్థిని తన తల్లిదండ్రులు, బంధువులకు చెప్పుకొని ఏడ్వడంతో విషయం బైటకి పొక్కింది. బాధితురాలి తల్లిదండ్రులు ఆ బాలుడిని కొట్టి.. అతడి నుంచి ఫోన్ లాక్కుని, అనంతరం అతడిని, ఫోనును పోలీసులకు అప్పగించారు. పోలీసులు నిందితుడిపై కేసు నమోదు చేసి.. జువెనైల్ హోంకు తరలించారు. కొల్లాపూర్లోని సాయి కృప ఆసుపత్రికి చెందిన ఇద్దరు వైద్యులు, ఓ నర్సును రిమాండ్ కు పంపారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో

# కేంద్ర బృందం తనిఖీలు

**గుంటూరు** గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో కేంద్ర బృందం తనిఖీలు నిర్వహించింది. ఏడుగురు సభ్యులతో కేంద్ర బృందం తనిఖీలు చేసింది. కవరేజీకి వెళ్లిన మీడియా కు అనుమతినివ్వలేదు. ఫోటోలు వీడియోలు తీయొద్దు అంటూ ఆంక్షలు విధించారు. గుట్టుచప్పుడు కాకుండా కేంద్ర బృందం తనిఖీలు నిర్వహించింది.

# జూనియర్ డాక్టర్ ఆత్మహత్యాయత్నం

**నెల్లూరు** నెల్లూరు మెడికల్ కాలేజీలో పీజీ సెకండ్ ఇయర్ చదువుతున్న గుంటూరుకు చెందిన ఓ జూనియర్ డాక్టర్ వ్యక్తిగత కారణాలతో అధిక మోతాదులో టాబ్లెట్లు తీసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది.

ఆమెను వెంటనే జీజీహెచ్ క్యాజువాలిటీకి తరలించి చికిత్స అందిస్తున్నారు. ‘నా చావుకు ఎవరూ కారణం కాదు. నా అన్‌స్టేబుల్ మైండ్ తో బతకలేకపోతున్నా. సారీ మా, సారీ పృథ్వీ, సారీ గీతా లక్ష్మి మేడం’ అని రాసిన నోట్ లభించినట్లు ప్రిన్సిపల్ రాజేశ్వరి తెలిపారు. ఈ ఘటన సంచలనం సృష్టించింది.

## శ్రీవారిని దర్శించుకున్న

# కేంద్ర మంత్రి మురుగన్

**తిరుమల**కేంద్ర సమాచార, ప్రసార శాఖ సహాయ మంత్రి మురుగన్ నేడు తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. సతీసమేతంగా విచ్చేసిన ఆయనకు టిటిడి అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.దర్శనం అనంతరం స్వామి వారి తీర్థప్రసాదాలను అందించారు.

## తిరుమలాపాలెంలో మంత్రి పొంగులేటి పర్యటన

**ఖమ్మం**ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం లో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం వచ్చిన తరువాత పేదలకు అండగా ఉందన్నారు. ఇందిరమ్మ ఇళ్ళు,సన్నబియ్యం,రైతులకు రుణమాఫీ లాంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశామని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రం లో ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్నామని ఆయన చెప్పారు. ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 72 వేల ఉద్యోగాలు ఇచ్చామని ఆయన వెల్లడించారు. భవిష్యత్తు లో పేద ప్రజలకు ప్రభుత్వం మరింత అండగా ఉంటుందని ఆయన అన్నారు.

## నీరు లేకుండా ఎండుతున్న పోలాలు

**మహబూబాబాద్** జిల్లాలో సాగు నీరు లేక పంట పొలాలు ఎండిపోతున్నాయి. కళ్లముందే కోత దశకు వచ్చిన పొలాలు ఎండిపోతుండడంతో రైతన్నల ఆవేదన అంతా ఇంతా కాదు. నర్సింహులపేట మండలం జయపురం, ముంగిమడుగు, రామన్నగూడెం గ్రామాల పరిధిలో సాగు నీరు లేక పంటలు ఎండిపోతున్నాయి. ఎండిపోతున్న పంటలను కాపాడుకునేందుకు రైతులు అష్టకష్టాలు పడుతున్నారు. జేసీబీలతో వాగుల్లో గుంతలు తవ్వినా నీళ్లు సరిపోకపోవడంతో రైతులు ఆందోళన పడ్డారు. ప్రభుత్వం వెంటనే సాగునీటి సమస్యలను తీర్చి తమ పంటలను కాపాడాలని డిమాండ్ చేస్తున్నారు.

## గ్యాస్ సిలిండర్ల కోరత

### – అందోళనలో ప్రజలు

**శ్రీకాకుళం**సెక్స్ రాకెట్ లో మన దేశానికి చెందిన కొంతమంది పెద్దలు ఉన్నారు. వారి పేర్లు త్వరలో బయటికి రాబోతుంది. ట్రంప్ మొదలుకుని, మైక్రోసాఫ్ట్ అధినేత వరకు సెక్స్ రాకెట్ లో కూరుకుపోయారని మాజీ కేంద్ర మంత్రి చింతా మోహన్ అన్నారు. ఇరాన్ దేశంలో, టెహ్రాన్ అనే ప్రాంతంలో న్యూడ్ రహస్యాలు, వీడియోలు, ఫోటోలు ఉన్నాయనే అనుమానంతో బాంబులు దాడి ప్రారంభించారు. యుద్ధం ప్రారంభించే రెండు రోజులు ముందు మన దేశ ప్రధాని ఇజ్రాయెల్ పర్యటనకు వెళ్లారు. ఈ పర్యటన ప్రజలందరూ ఆలోచించాలి. ఇరాన్ పై యుద్ధం వల్ల ప్రపంచ దేశాలు సంక్షోభంలో పడిపోయింది. మూడు నెలలకు ఒకసారి గ్యాస్ సిలిండర్ వస్తుందన్న నమ్మకం లేదు. గ్యాస్ సిలిండర్ అయిపోతే, అందుతుందో లేదో అని ఆందోళనలో దేశ ప్రజలు ఉన్నారు. ఎఫ్స్టీన్ అనే వ్యక్తి ప్రపంచ అధినేతలకు అమ్మాయిలను సప్లై చేస్తాడు. అభ్యుదయవాదులుగా ఉండాల్సిన దేశాధినేతలు సెక్స్ రాకెట్ లో ఇరుక్కోవడం గమనార్హం. ఎన్డీఏ ప్రభుత్వం ఇడ్లీ పైన, దోశలు పైన, ఇస్త్రీపైన, చిన్న చిన్న ఉద్యోగస్తులపైన పన్నులు వసూలు చేసి, యుద్ధ విమానాలు కొంటోంది. శాంతి, సంతోషం, సుఖం, సంక్షేమం, అభివృద్ధి దేశానికి కావాలి. లక్షల కోట్లు ఖర్చుపెట్టి, యుద్ధ విమానాలు కొనడం తప్పని అన్నారు.

## తాండూరులో 5 కే రన్

**తాండూర్** ప్రజాపాలనబిప్రగతి ప్రణాళిక 99 డేస్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా తాండూర్ మున్సిపల్ ఆధ్వర్యంలో పాత మున్సిపల్ నుండి విలేమూన్స్ చౌరస్తా వరకు 5ఐ రన్ నిర్వహించరు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు ఆరోగ్య చైతన్యం పెంపొందించేందుకు, క్రీడాస్ఫూర్తిని పెంచాలని లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధితో పాటు ఆరోగ్య తెలంగాణ ఏర్పాటు దిశగా 99 డేస్ యాక్షన్ ప్లాన్ లో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని పరిశుభ్రమైన తాండూర్ దిశగా ప్రజలందరూ మున్సిపల్ సిబ్బందికీ సహకరించాలని ఆరోగ్యకరమైన జీవనశైలి కోసం ప్రతిరోజూ వ్యాయామం,క్రీడలు,నడక, ఆటల ద్వారా శారీరక-మానసిక దృఢత్వం పెరుగడంతో పాటు మన నిత్య జీవితం ఆనందదాయకంగా ఉంటుందని,ఆరోగ్య తాండూర్బిఅభివృద్ధి తాండూర్ దిశగా మనందరం పార్టీలకు అతీతంగా కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పట్లోళ్ళ నీరజ బాల్ రెడ్డి,వైస్ చైర్మన్, కమిషనర్ మధుసూదన్ రెడ్డి, తాండూర్ ఎమ్మార్వో తారసింగ్,వార్డు కౌన్సిలర్స్, మున్సిపల్ సిబ్బంది,వాకర్స్ టీం సభ్యులు, పట్టణ ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు..

## జాబ్ క్యాలెండర్ బౌన్స్ అయింది

### – నిరుద్యోగులపై పోలీసులు లాఠీ ఛార్జ్ చేశారు

### – బీఆర్ఎస్ నేత రాకేష్ రెడ్డి

**హైదరాబాద్** ప్రభుత్వం ప్రజా పాలన,ప్రగతి ప్రోగ్రామ్ కింద 99 రోజుల ప్రణాళిక చేపట్టింది. రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగుల కోసం ఒక్క రోజు చర్చించక పోవడం దురదృష్టకరం. రాహుల్ గాంధీ,ప్రియాంక గాంధీ యూత్ డిక్లరేషన్ పేరుతో నిరుద్యోగులకు ఆశలు కల్పించారు. జాబ్ క్యాలెండర్ పేరుతో 2 లక్షల ఉద్యోగాలు సంవత్సరానికి ఇస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీని నమ్మి ఓట్లు వేస్తే పోరాటం చేస్తున్న వారి తలలు పగలగొడుతున్నాదని బీఆర్ఎస్ నేత ఏనుగుల రాకేష్ రెడ్డి అన్నారు. యూపీఎస్సి కొత్త నిబంధనతో నెల రోజులు ఆలస్యంగా నోటిఫికేషన్ ఇచ్చింది. జ్యుడీషియరీ వ్యవస్థలో సంస్కరణలు వచ్చాయి.

ఏపీ ప్రభుత్వం ఇటీవల కొత్త నిబంధన తెచ్చింది. కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ సమస్యపై కమిటీ వేసింది. తెలంగాణ ప్రభుత్వం సిలబస్ కమిటీ వేసి సంవత్సరం అయినా ఉలుకు,పలుకు లేదు. నిరుద్యోగ సమస్య ప్రభుత్వానికి ప్రయారిటీ లేదు. ఉద్యోగాల పేరుతో ప్రభుత్వం నాటకాలాడుతోంది. రాష్ట్రంలో నిరుద్యోగ యువకులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. జాబ్ క్యాలెండర్ అసెంబ్లీలో డిప్యూటీ సీఎం భట్టి ప్రవేశ పెడితే ఇప్పటి వరకు దిక్కు లేదు. జాబ్ క్యాలెండర్ బౌన్స్ అయింది. వీళ్ళు సిపాయిలు అయినట్లు మూసీని ప్రక్షాళన చేసి నైట్ ఎకానమీ తయారు చేస్తారు అంట. ప్రయివేటు ఉద్యోగాలపై ప్రభుత్వం పాలసీ ఏంటి... కేసీఆర్ హయాంలో ఐటీ ఉద్యోగాలు 10 లక్షలు కొత్తగా వచ్చాయి. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు ప్రతి రెండు ఏళ్లకు ఒక సారి పోలీస్ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చారు. చివరిగా బిఆర్ఎస్ ప్రభుత్వంలో 2022లో పోలీస్ ఉద్యోగాలకు నోటిఫికేషన్ వచ్చింది. నిరుద్యోగుల పుణ్యంతోనే ఎమ్మెల్యేలు, ఎంపీలు అయ్యారు. దిల్ సుఖ్ నగర్ లో ఆందోళన చేసిన నిరుద్యోగులపై పోలీసులు లాఠీ ఛార్జ్ చేశారు. నిరుద్యోగులు రేవంత్ రెడ్డి సెక్రటేరియట్ మెట్లు ఎక్కే విధంగా చేశారు. రేవంత్ రెడ్డి నిరుద్యోగులను పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కిస్తున్నారు. రేవంత్ రెడ్డి తన ప్రభుత్వాన్ని,పాలనను అప్ డేట్ చేసుకోవాలని అన్నారు.

### మూసీ రివర్ ప్రాజెక్టు కార్యక్రమానికి

## బీఆర్ఎస్ దూరం

**హైదరాబాద్**(మూసీ రివర్ ప్రాజెక్టుపై సీఎం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కు బిఆర్ఎస్ దూరం అని ప్రకటించింది. హైదరాబాద్, రంగారెడ్డితో పాటు నల్గొండ జిల్లాలోని అన్ని పార్టీల ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలకు ప్రభుత్వం ఆహ్వానం పంపింది. మూసీ రివర్ ప్రాజెక్టును బీఆర్ఎస్ వ్యతిరేకిస్తుంది. మూసీ ప్రక్షాళన పేరుతో పేదల ఇళ్లను కూల్చుతున్నారని ఆరోపిస్తుంది. మూసీ ప్రాజెక్టుకు వ్యతిరేకం కాదంటూనే దాని పేరుతో లక్షా 50 వేల కోట్ల అవినీతికి ప్రభుత్వం పాల్పడుతోందని ఆరోపిస్తుంది.

## పురిట బిడ్డ మృతి

### – వైద్యుల నిర్లక్ష్యమని బంధువుల అందోళన

**తిరుపతి** వైద్యాధికారుల నిర్లక్ష్యంతో పురిట బిడ్డ మృతి చెందాడని బంధువులు అందోళనకు దిగారు. బుధవారం ఉదయం ప్రసవ నొప్పులతో మహిళ తిరుపతి ప్రసూతి ఆసుపత్రిలో అడ్మిట్ అయింది. మధ్యాహ్నం మగ బిడ్డకు జన్మనిచ్చింది. ఆపై మహిళా బీపీ పెరగడంతో తల్లిని ఐసీయూ కు తరలించారు. గురువారం సాయంత్రం బిడ్డకు వైద్యులు ఇంజెక్షన్ ఇచ్చారు. ఇంజెక్షన్ వికటించడంతో శుక్రవారం తెల్లవారిజామున 2 గంటలకు శిశువు మృతి చెందిందని బంధువుల అరోపణ. బిడ్డ మృతి చెందడంపై పొంతనలేని సమాధానం ఇస్తున్నారని అన్నారు. డయల్ 100 ద్వారా పోలీసులకు ఫిర్యాదు చేసారు. మృతి చెందిన శిశువుతో ఆసుపత్రి ఎదుట నిరసన చేసారు. నిర్లక్ష్యం వహించిన వైద్యాధికారులపై చర్యలు తీసుకోవాలంటూ డిమాండ్ చేసారు.

## కీసరగుట్టలోని శ్రీ వేంకటేశ్వర వేద విజ్ఞాన పీఠాన్ని సందర్శించిన టిటిడి చైర్మెన్ బి.ఆర్. నాయుడు

తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ సమీపంలోని కీసరగుట్టలో ఉన్న శ్రీ వేంకటేశ్వర వేద విజ్ఞాన పీఠాన్ని టిటిడి చైర్మెన్ బి.ఆర్. నాయుడు శుక్రవారం సందర్శించారు. శ్రీ ఎస్వీ వేద పాఠశాలకు చేరుకున్న ఆయనకు వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం వేదాశీర్వచనాల మధ్య ప్రార్థనా మందిరానికి చేరుకుని, వేద పండితులు మరియు విద్యార్థులతో కలిసి శ్రీ వేంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. తరువాత వేద పండితులు ఆయనకు పుష్పమాల, ఫలాలు, శాలువాతో సత్కారం చేశారు. ఈ సందర్భంగా టిటిడి ఆధ్వర్యంలో నడుస్తున్న శ్రీ వేంకటేశ్వర వేద పాఠశాల గురించి టిటిడి చైర్మెన్ వివరాలు తెలుసుకున్నారు. పాఠశాల ఎప్పుడు స్థాపించబడింది, ప్రస్తుతం ఎంత మంది విద్యార్థులు వేద విద్యను అభ్యసిస్తున్నారు అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే వేద విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. వేద పండితులు, విద్యార్థులు మరియు సిబ్బందికి సమస్యలు ఉన్నాయా అని కూడా తెలుసుకున్నారు. పాఠశాలలో లభిస్తున్న సౌకర్యాలపై విద్యార్థులు మరియు అధ్యాపకులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వేద పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ గూడ శ్రీనివాస శర్మ అవధాని మాట్లాడుతూ, ఈ పాఠశాల 1981 సంవత్సరంలో స్థాపించబడిందని, ప్రస్తుతం



132 మంది విద్యార్థులు వేద విద్యను అభ్యసిస్తున్నారని టిటిడి చైర్మెన్‌కు తెలిపారు.

### కొండపల్లి ఇండస్ట్రియల్ ఏరియాలో

## భారీగా డ్రగ్స్ పట్టివేత

**ఎన్టీఆర్ జిల్లా** కొండపల్లి ఇండస్ట్రియల్ ఏరియాలో భారీగా డ్రగ్స్‌ను అధికారులు పట్టుకున్నారు. డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డీఆర్ఐ) అధికారులు నిర్వహించిన తనిఖీల్లో సుమారు రూ.47 కోట్ల విలువైన 237 కిలోలల్ప్రాజోలం స్వాధీనం చేసుకున్నారు. కెమికల్ కంపెనీ పేరుతో డ్రగ్స్ తయారీ జరుగుతోందని సమాచారం అందడంతో డీఆర్ఐ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశారు. అలాగే 800 కిలోల ముడి పదార్థాలు, 2,860 లీటర్ల రసాయనాలను కూడా సీజ్ చేశారు. హైదరాబాద్ నెట్‌వర్క్ ద్వారా ముడి సరుకులు సరఫరా చేసి, తయారైన డ్రగ్స్‌ను వివిధ ప్రాంతాలకు పంపిణీ చేస్తున్నట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైంది. ఈ ఘటనపై అధికారులు మరింత లోతుగా దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

### ఎంఎస్ఎంఈ ఎక్స్ పోను

## ప్రారంభించిన ఎంపి చిన్ని

**విజయవాడ** లబ్బీపేట ఎస్ఎస్ కన్వెన్షన్ హాల్ లో ఏపీ ఎంఎస్ఎంఈ ఎక్స్ పో - 2026 ను ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), స్థానిక ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు ప్రారంభించారు. ఎక్స్ పో లో స్టాల్స్ ను పరిశీలించారు. ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని ) మాట్లాడుతూ ఎన్టీఆర్ జిల్లాలో ఎం ఎస్ ఎం ఈ పరిశ్రమలు వృద్ధి చెందేందుకు ప్రభుత్వం చేయూత ఇస్తోంది. ప్రతి ఇంట్లోనూ ఒక పారిశ్రామికవేత్త ఉండాలనేదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంకల్పం. ఎంఎస్ఎంఈ సంస్థల బలోపేతంతోనే అది సాధ్యపడుతుంది. ఈ సంస్థలు బలోపేతం చెందడం ద్వారా యువతకు ఉపాధి కల్పన లభిస్తుంది. ఈ ఎక్స్పో -2026 ను ఏర్పాటు చేసి రాష్ట్రీయ ఉత్పత్తుల ను స్టాల్స్ ద్వారా ప్రదర్శనలో ఉంచటం సంతోషకరమని అన్నారు. రానున్న కాలంలో జగ్గయ్యపేట, మైలవరం తదితర ప్రాంతాలలో ఎబఎవ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎక్స్పోలు ఏర్పాటు చేసేందుకు సహకరిస్తామని అన్నారు. ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు మాట్లాడుతూ ప్రతి ఇంట్లోనూ ఒక పారిశ్రామికవేత్త ఉండాలంటే పరిశ్రమలు వృద్ధి చెందాలి. చిన్న మధ్యతరగతి పరిశ్రమల ద్వారానే క్షేత్రస్థాయిలో ఉపాధి కల్పన పెరుగుతుందని అన్నారు.

## మండల కార్యాలయం ముందు బీజేపీ ధర్నా

**శేరిలింగంపల్లి** నిరు పేదలకు ఇందిరమ్మ ఇళ్లు, డబుల్ బెడ్ రూమ్ లను ప్రభుత్వం వెంటనే పంపిణీ చేయాలంటూ శేరిలింగంపల్లి ఎమ్మార్వో కార్యాలయం ముందు బిజెపి నాయకులు ధర్నా నిర్వహించారు. బిజెపి అధికార ప్రతినిధి రవికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ ధర్నాలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ఎమ్మార్వో కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పేదల ఇంటి నిర్మాణం కోసం నిధులు విడుదల చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని వాపోయారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం లో నిరుపేదలకు వెంటనే డబుల్ బెడ్ రూమ్ పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.

## గ్యాస్ కొరత: కట్టెల ధరలు రెట్టింపు

### – హోటళ్లు మూత.




**హైదరాబాద్** హైదరాబాద్ నగరంలో గ్యాస్ కొరత తీవ్రమైంది. మూడు రోజుల కిందట క్వింటాల్ రూ.1200 ఉన్న కట్టెల ధర ఇప్పుడు రెట్టింపు అయింది. పెళ్లిళ్ల సీజన్, సిలిండర్ల సరఫరా తగ్గడంతో హాస్టళ్లు, రెస్టారెంట్లు టన్నుల కొద్దీ కట్టెలను కొనుగోలు చేస్తున్నాయి. డిమాండ్ పెరగడంతో భువనగిరి, ఆలేరు నుంచి హైదరాబాద్‌కు పెద్ద ఎత్తున కట్టెలు చేరుకుంటున్నాయి. గ్యాస్ అందుబాటులో లేక కొన్ని హోటళ్లు మూతపడ్డాయి. వినియోగదారులు తెల్లవారుజాము నుంచే కట్టెల మండీల వద్ద బారులు తీరుతున్నారు. గ్యాస్ సిలిండర్ల కోసం ఒక నెల ముందు బుక్ చేసుకోవాలని వినియోగదారులు వాపోతున్నారు.

## కవయిత్రి మొల్ల జయంతి వేడుకలు

### – ఘనంగా నిర్వహించిన నంద్యాల జిల్లా పోలీసులు....

**నంద్యాల** నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రముఖ కవయిత్రి మొల్ల జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కవయిత్రి మొల్ల చిత్రపటానికి స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి శ్రీనివాసరెడ్డి పూలమాల వేసి పుష్పగుచ్చాలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి శ్రీనివాసరెడ్డి గారు మాట్లాడుతూ ఆతుకూరి మొల్లమాంబ (కవయిత్రి మొల్ల) 16వ శతాబ్దంలో కడప జిల్లా గోపవరం గ్రామం నందు సామాన్య కుటుంబంలో జన్మించింది. మొదటి మహిళా కవయిత్రిగా స్వతంత్ర రచనలకు మార్గం వేసింది. కవయిత్రి మొల్ల తన అద్భుత ప్రతిభతో 'మొల్ల రామాయణాన్ని' అతి సులువైన పదాలతో అందరికీ అర్థమగురీతిలో తెలుగులో రాసి ముద్దులయ్యేలా చేసింది.

ఆమె రాసిన రామాయణం 'మొల్ల రామాయణం'గా ఎంతో ప్రసిద్ధి చెందింది. రామాయణాన్ని తెలుగులో రాసిన తొలి కవయిత్రిగా కూడా ఆమె ఎంతో పేరు ప్రఖ్యాతలు గాంచింది ఎటువంటి రాజపోషణ లేకుండా, కేవలం భక్తితో ఆమె చేసిన సాహిత్య కృషి నేటి తరానికి, ముఖ్యంగా మహిళా సాధికారతకు గొప్ప స్ఫూర్తి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి గారితో పాటు రిజర్వ్ ఇన్స్పెక్టర్లు మంజునాథ్, బాబు, ఆర్ ఎస్ ఐ లు ఉమామహేశ్వర్ రెడ్డి ,హర్షవర్ధన్ రెడ్డి ,శ్రీనివాసులు జిల్లా పోలీస్ పరిపాలన విభాగం అధికారులు కృష్ణారెడ్డి,ఖాదర్ వలీ,మరియు సిబ్బంది. పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## డ్రైవర్లకు కంటిచూపు ఎంతో కీలకం

### - డిఫెన్స్ డ్రైవింగ్కు స్పష్టమైన దృష్టి అవసరం

### - బాలనగర్ పోలీస్ స్టేషన్లో డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహణ



**మహబూబ్ నగర్** బాలనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆటో డ్రైవర్లు, క్యాబ్ డ్రైవర్లు మరియు జాతీయ రహదారి 44 మీదుగా ప్రయాణించే భారీ వాహనాల డ్రైవర్ల కోసం ఉచిత కంటి మరియు ఈ.సి.జీ పరీక్షల వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ఈ శిబిరాన్ని భవాని ఐ కేర్ మరియు విజయ కార్డిక్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అదనపు ఎస్పీ ఎన్.బి.రత్నం హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైవర్కు కంటిచూపు స్పష్టంగా ఉండటం అత్యంత ముఖ్యమని, డ్రైవింగ్ సమయంలో ఎదురుగా, పక్కన మరియు వెనుక నుంచి వచ్చే వాహనాలను నిరంతరం గమనిస్తూ అప్రమత్తంగా ఉండాల్సి ఉంటుందని తెలిపారు. డిఫెన్స్ డ్రైవింగ్లో కంటిచూపు కీలక పాత్ర పోషిస్తుందని, కంటిచూపు మెరుగ్గా ఉంటే ప్రమాదాలను ముందుగానే గుర్తించి నివారించగలుగుతారని పేర్కొన్నారు. అదేవిధంగా రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ హెల్మెట్ వినియోగం, సీట్ బెల్ట్ ధరించడం, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, అలాగే సరైన లైన్ డ్రైవింగ్ పాటించడం వంటి అంశాలపై డ్రైవర్లకు పిపిటి ప్రదర్శన ద్వారా వివరించారు. డ్రైవింగ్ నైపుణ్యాలు మరియు రోడ్డు భద్రత నియమాలపై కూడా వారికి అవగాహన కల్పించారు.

ఈ శిబిరంలో బాలనగర్ ప్రాంతానికి చెందిన ఆటో డ్రైవర్లు, క్యాబ్ డ్రైవర్లు మరియు జాతీయ రహదారి మీదుగా ప్రయాణించే ఇతర భారీ వాహనాల డ్రైవర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని కంటి పరీక్షలు, ఇఅఉ చేయించుకున్నారు.

## నాగుపాము కలకలం

**మార్కాపురం** రైల్వే స్టేషన్ పరిధిలోని మహమ్మద్ నగర్ లో రాత్రి ఓ ఇంట్లో కి నాగుపాము దూరింది. బుసలు కొడుతున్న నాగుపాము ను చూసి ఇంటి వాసులు భయభ్రాంతులై కేకలు వేసింది. కాలనీ వాసులు అటవీశాఖ స్నేక్ క్యాచర్ కు సమాచారం ఇచ్చారు. బుసలు కొడుతున్న నాగుపామును చాకచకంగా పట్టుకొని సీసాలో బంధించారు.

## ఎస్సార్ నగర్లోని దుర్గా హాస్టల్లో కట్టెల పొయ్యిపై వంట

**హైదరాబాద్** హైదరాబాద్లోని ఎస్సార్ నగర్ ప్రాంతంలోని దుర్గా హాస్టల్లో గ్యాస్ సిలిండర్లు అందుబాటులో లేకపోవడంతో హాస్టల్ సిబ్బంది కట్టెల పొయ్యిపై వంట చేస్తున్నారు. గ్యాస్ సరఫరా లేకపోవడంతో హాస్టల్ యాజమాన్యం తాత్కాలికంగా పాతకాలం తరహాలో కట్టెల పొయ్యిని ఉపయోగిస్తూ వంట నిర్వహిస్తున్నారు. విద్యార్థులకు భోజనం అందించడంలో అంతరాయం రాకుండా ఉండేందుకు సిబ్బంది ఈ విధంగా వంట చేయాల్సి వస్తోంది. పాత కాలంలో ఎలా అయితే కట్టెల పొయ్యిపై వంట చేసేవారో అదే పద్ధతిలో ప్రస్తుతం వంట జరుగుతోంది. గ్యాస్ సిలిండర్లు త్వరగా అందుబాటులోకి వస్తే ఈ సమస్య పరిష్కారం అవుతుందని హాస్టల్ సిబ్బంది చెబుతున్నారు.

## ఉస్తాద్ భగత్ సింగ్కు లైన్ క్లియర్

**హైదరాబాద్,** పవన్ కల్యాణ్ ఉస్తాద్ భగత్ సింగ్ మూవీ టికెట్ ధరల పెంపునకు లైన్ క్లియర్ అయినట్లు తెలుస్తోంది. సినిమా టికెట్ ధరల పెంపుపై రీసెంట్గా తెలంగాణ హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులపై సుప్రీంకోర్టు స్టే విధించింది. సినిమా టికెట్ ధరలు పెంచాలంటే రిలీజ్కు 90 రోజుల ముందే ప్రభుత్వం జీవో జారీ చేయాలంటూ తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను నిలిపేసింది. తెలంగాణ హైకోర్టు ఆదేశాల ప్రకారం కొత్త సినిమాలకు టికెట్ ధరల పెంచాలంటే ప్రభుత్వం 90 రోజుల ముందే జీవో జారీ చేయాల్సి ఉంటుంది. దీంతో ప్రముఖ చిత్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై విచారించిన సర్వోన్నత న్యాయస్థానం... ప్రస్తుతానికి టికెట్ ధరల పెంపుపై ఎప్పుడూ అనుసరిస్తున్న విధానాన్నే కంటిన్యూ చేయాలని సూచించింది. దీంతో త్వరలో రిలీజ్ కాబోయే కొత్త చిత్రాలకు బిగ్ రిలీఫ్ దక్కింది. ప్రీమియర్ షోలకు అనుమతి దగ్గర నుంచి టికెట్ ధరలు పెంచుకునే వెసులుబాటు కలుగుతుంది. సుప్రీంకోర్టు ఆదేశాలతో పవర్ స్టార్ పవన్ కల్యాణ్ ఉస్తాద్ భగత్ సింగ్ మూవీ టికెట్ ధరల పెంపునకు లైన్ క్లియర్ అయ్యింది. నిజానికి ఈ మూవీ నిర్మించిన మైత్రీ మూవీ మేకర్సే సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఈ నెల 19న మూవీ రిలీజ్ కానుండగా విడుదలకు కొద్ది రోజుల ముందు టికెట్ ధరల పెంపునకు ప్రభుత్వం అనుమతి ఇచ్చే అవకాశం ఉంది. ప్రీమియర్ షోలకు కూడా అనుమతి ఇవ్వొచ్చు. అటు, ఏపీలోనూ టికెట్ ధరలు పెరిగే ఛాన్స్ ఉంది. రిలీజ్కు 2 రోజుల ముందే జీవో వచ్చే ఛాన్స్ ఉంది.

సంక్రాంతి సందర్భంగా టికెట్ ధరలు పెంచుతూ రాష్ట్ర హోంశాఖ ముఖ్య కార్యదర్శి మెమో ఇష్యూ చేశారు. దీనిపై హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా న్యాయస్థానం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. టికెట్ ధరలు పెంచకూడదని స్పష్టమైన ఆదేశాలున్నా... 'మన శంకర వరప్రసాద్ గారు' మూవీకి ఎలా అనుమతించారని ప్రశ్నించింది. ప్రభాస్ 'ది రాజా సాబ్' సినిమాకు ఒకే రోజు టికెట్ ధరల పెంపునకు అనుమతిస్తూ మెమో జారీ చేస్తే ఈ విషయాన్ని కోర్టు దృష్టికి ఎందుకు తీసుకు రాలేదని నిలదీసింది. టికెట్ ధరలు పెంచొద్దంటూ హైకోర్టు ఉత్తర్వులు వెలువరించినా పబ్లిక్ డొమైన్లో ధరల పెంపు మెమో పెట్టడంపై కోర్టు ధిక్కరణగా పరిగణలోకి తీసుకుంటున్నట్లు తెలిపింది. ఇకపై మూవీ టికెట్ ధరల పెంపు నిర్ణయాన్ని రిలీజ్కు 90 రోజుల ముందే వెల్లడించాలని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఆదేశాలపై మైత్రీ మూవీ మేకర్స్ సుప్రీంకోర్టును ఆశ్రయించగా స్టే విధించింది.

# అనుష్క పెళ్లిపై మళ్లీ ఊహాగానాలు



## ఈ ఏడాదే స్వీటీ పెళ్లి చేసుకుంటుందంటూ ప్రచారం..!

తెలుగు సినీ పరిశ్రమలో స్టార్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగిన అనుష్క శెట్టి పెళ్లి గురించి తాజాగా సోషల్ మీడియాలో పలు వార్తలు వైరల్ అవుతున్నాయి. ఎంతో మంది హీరోయిన్లు ఇండస్ట్రీకి వచ్చినా కూడా అనుష్కకు ఉన్న ప్రత్యేక స్థానం ఇప్పటికీ అలాగే కొనసాగుతోంది. తన నటన, వ్యక్తిత్వంతో ప్రేక్షకుల్లో అపారమైన అభిమానాన్ని సంపాదించిన ఈ ముద్దుగుమ్మ గురించి పెళ్లి వార్తలు గతంలో కూడా పలుమార్లు వినిపించిన సంగతి తెలిసిందే. అనుష్క తన సినీ ప్రయాణాన్ని సూపర్ సినిమాతో ప్రారంభించింది. ఆ తర్వాత తక్కువ సమయంలోనే స్టార్ హీరోయిన్‌గా ఎదిగి టాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక గుర్తింపును సంపాదించుకుంది. అనేక మంది స్టార్ హీరోల సరసన నటించి వరుస విజయాలను అందుకుంది. ఒక సమయంలో తెలుగు సినిమాల్లో ఏ సినిమా చూసినా అనుష్కనే హీరోయిన్‌గా కనిపించేది. తర్వాత కాలంలో ఆమె పాత్రలకు ప్రాధాన్యం ఉన్న సినిమాలను మాత్రమే ఎంపిక చేసుకుంటూ ముందుకు సాగింది. ముఖ్యంగా బాహుబలి: ది బిగినింగ్, బాహుబలి: ది కంక్లూజన్ చిత్రాల ద్వారా అనుష్క పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు పొందింది. ఈ సినిమాల విజయంతో ఆమె క్రేజ్ దేశవ్యాప్తంగా పెరిగింది. అయితే గత కొన్నేళ్లుగా అనుష్క సినిమాల సంఖ్య తగ్గించింది. ఏడాదికి ఒకటి లేదా రెండు సినిమాలు మాత్రమే చేస్తూ కెరీర్‌ను కొనసాగిస్తోంది. ఇదే సమయంలో ఆమె వ్యక్తిగత జీవితంపై కూడా తరచూ రూమర్స్ వినిపిస్తున్నాయి. గతంలో అనుష్క ఒక డాక్టర్‌ను పెళ్లి చేసుకోబోతుందనే వార్తలు వినిపించాయి. అలాగే ఒక స్టార్ హీరోతో ఆమె వివాహం జరగబోతుందనే ఊహాగానాలు కూడా వచ్చాయి. కానీ ఆ వార్తలన్నింటికీ ఎప్పుడూ అధికారిక ధృవీకరణ రాలేదు. ఇప్పుడు తాజాగా మరోసారి అనుష్క పెళ్లి గురించి వార్తలు వైరల్ అవుతున్నాయి. ప్రస్తుతం ఆమె వయసు 44 సంవత్సరాలు కాగా, కుటుంబ సభ్యుల ఒత్తిడి పెరగడంతో పెళ్లికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు టాక్ వినిపిస్తోంది. కుటుంబానికి దగ్గర బంధువైన ఒక వ్యాపారవేత్తతో ఆమె వివాహం జరగబోతుందని సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. ఇరు కుటుంబాల మధ్య అంగీకారం కూడా జరిగినట్లు, త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉందని సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఇటీవల కాలంలో అనుష్క సినిమాలకు కొంత దూరంగా ఉంటూ వ్యక్తిగత జీవితంపై ఎక్కువగా దృష్టి పెడుతున్నట్లు తెలుస్తోంది. ఇదే సమయంలో ఆమె కొత్త ప్రాజెక్టుల విషయంలో కూడా జాగ్రత్తగా నిర్ణయాలు తీసుకుంటోంది.

# విడాకుల తర్వాత హన్సిక తొలి పోస్ట్..

## కష్టాలలోను పాజిటివ్‌గా, ధైర్యంగా ఉండాలంటూ కామెంట్



టాలీవుడ్, కోలీవుడ్ ప్రేక్షకులను తన అందం, నటనతో అలరించిన ప్రముఖ నటి హన్సిక మోత్వాని వ్యక్తిగత జీవితానికి సంబంధించిన వార్త నెట్టింట ఎంతగా వైరల్ అయిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. సోహైల్ కతూరియాని ప్రేమించి పెళ్లి చేసుకున్న హన్సిక అతనికి విడాకులు ఇచ్చినట్టు జోరుగా ప్రచారం సాగింది. కొంతకాలంగా ఈ జంట మధ్య విభేదాలు ఉన్నాయని ప్రచారం జరుగుతుండగా, ముంబైలోని బాంద్రా కోర్టు వీరి విడాకులను ఖరారు చేసిందని కొన్ని మీడియా వర్గాల్లో వార్తలు వెలువడ్డాయి. అయితే ఈ విషయంపై ఇప్పటివరకు అధికారిక ప్రకటన మాత్రం వెలువడలేదు. అయితే తాజాగా హన్సిక తన సోషల్ మీడియాలో ఓ ఇంట్రెస్టింగ్ పోస్ట్ పెట్టింది చర్ది కాలా ఆల్వేస్ అనే పంజాబీ కొటేషన్ షేర్ చేయగా, దాని అర్ధం ఏంటంటే.. ఎలాంటి కష్టాలలో ఉన్నా కూడా పాజిటివ్‌గా, ధైర్యంగా ఉండాలని దీని అర్ధం.అంటే తన జీవితంలో మరో కొత్త అధ్యాయం ప్రారంభించడానికి తాను సిద్ధంగా ఉన్నానని హన్సిక ఇన్‌డైరెక్ట్ కామెంట్ పెట్టి ఉంటుందని నెటిజన్స్ భావిసక్తున్నారు. ఇక హన్సిక మోత్వానీ, వ్యాపారవేత్త సోహైల్ కతూరియా 2022 డిసెంబర్ 4న రాజస్థాన్‌లోని జైపూర్‌లో అట్టహాసంగా జరగగా, ఈ పెళ్లి వేడుక ఎంతో గ్రాండ్‌గా జరిగి అప్పట్లో సోషల్ మీడియాలో కూడా పెద్ద ఎత్తున చర్చకు దారితీసింది. పెళ్లి తర్వాత కొంతకాలం వరకు ఈ జంట సంతోషంగా జీవిస్తున్నట్లు కనిపించింది. అయితే పెళ్లి అనంతరం కొన్ని నెలలకే వీరిద్దరి మధ్య విభేదాలు మొదలయ్యాయని సినీ వర్గాల్లో ప్రచారం జరిగింది. గత కొంతకాలంగా హన్సిక తన భర్తకు దూరంగా ఉంటూ తల్లితో కలిసి నివసిస్తున్నట్లు వార్తలు వచ్చాయి. అదే సమయంలో హన్సిక తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతా నుంచి భర్తతో కలిసి ఉన్న పెళ్లి ఫోటోలను తొలగించడం కూడా ఈ పుకార్లకు మరింత బలం చేకూర్చింది. దీంతో ఈ జంట మధ్య సంబంధాలు సరిగా లేవని అభిమానులు భావించారు. హన్సిక వివాహం జరిగిన సమయంలో కూడా కొన్ని వివాదాలు చర్చనీయాంశమయ్యాయి. సోహైల్ కతూరియాకు ఇది రెండో వివాహం కాగా, అతని మొదటి భార్య హన్సికకు సన్నిహిత స్నేహితురాలు అన్న వార్తలు అప్పట్లో సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.ఈ ట్రోల్స్‌పై హన్సిక స్పందిస్తూ, సోహైల్ గతం తనకు తెలుసని , వారు విడిపోవడానికి తాను కారణం కాదని స్పష్టం చేశారు. అయితే హన్సిక, సోహైల్ కతూరియా విడిపోవడానికి గల ఖచ్చితమైన కారణాలు ఇంకా బయటకు రాలేదు. వ్యక్తిగత విభేదాల కారణంగానే ఈ జంట విడాకులు తీసుకున్నట్లు సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.

# రఫ్ఫాడించే ఆటకూలీ



అగ్ర హీరో రామ్‌చరణ్ నటిస్తున్న పానిండియా యాక్షన్ డ్రామా 'పెద్ది' నిర్మాణానంతర పనుల్లో బిజీగా ఉంది. బుచ్చిబాబు సాన దర్శకత్వంలో, వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీష్ కిలారు నిర్మిస్తున్న ఈచిత్రం ఏప్రిల్ 30న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న విషయం తెలిసిందే. ఎన్నో ప్రత్యేకతలతో ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ చిత్రం తాజాగా మరో ప్రత్యేకతను కూడా సొంతం చేసుకున్నది. టాలీవుడ్‌లో అత్యాధునిక డాల్బీ ఫార్మాట్‌లో విడుదల కానున్న తొలి సినిమాగా 'పెద్ది' నిలువనుంది. రామ్‌చరణ్ రగ్గ్‌డ్ అవతార్‌ను డాల్బీ సినిమాస్ ఫార్మాట్‌లో చూడటం ప్రేక్షకులకు ఓ గొప్ప అనుభూతినిస్తుందని మేకర్స్ చెబుతున్నారు. ఈ సందర్భంగా విడుదల చేసిన పోస్టర్‌లో.. బ్యాట్ పట్టుకొని మైదానాన్ని రఫ్ఫాడించే ఆటకూలీగా రామ్‌చరణ్ దర్శనమిస్తున్నారు. ఉత్తరాంధ్ర నేపథ్యంతో సాగే ఈ పీరియడ్ యాక్షన్ డ్రామాలో జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తుండగా, శివరాజ్‌కుమార్ కీలక పాత్ర పోషిస్తున్నారు. జగపతిబాబు, బోమన్ ఇరానీ, దివ్యేందుశర్మ ఇతర పాత్రధారులు. ఈ చిత్రానికి కెమెరా: ఆర్.రత్నవేలు, సంగీతం: ఏ.ఆర్.రెహమాన్, సహనిర్మాత: ఇషాన్ సక్సేనా, సమర్పణ: మైత్రీమూవీమేకర్స్, సుకుమార్ రైటింగ్స్.

# అజ్ఞాత వీరుడి సాహసం



రణ్‌వీర్‌సింగ్ నటించిన 'ధురంధర్-2' చిత్రం కోసం దేశవ్యాప్తంగా అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ స్పై యాక్షన్ థ్రిల్లర్ తొలిభాగం బాక్సాఫీస్ వద్ద రికార్డులను సృష్టించింది. ఈ నేపథ్యంలో 'ధురంధర్: ది రివేంజ్' సీక్వెల్‌పై అంచనాలు ఆకాశాన్నంటుతున్నాయి. ఈ నెల 19న ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా విడుదలకానుంది. తాజాగా ఈ సినిమా ట్రైలర్‌లో బీజీఎమ్‌గా ఉపయోగించిన 'ఆరి ఆరి' అనే పాటను టీ సిరీస్ యూట్యూబ్ ఛానల్‌లో అందుబాటులోకి తెచ్చారు. శశ్వత్ సచ్‌దేవ్ కంపోజ్ చేసిన ఈ గీతాన్ని నవతేజ్ సింగ్ రెహల్, ఖాన్‌సాబ్, జాస్మిన్ సండ్లాస్, సుధీర్ యదువంశీ ఆలపించారు. ఈ పాట తాలూకు మ్యూజిక్ వీడియో విజువల్స్ ఆకట్టుకునేలా ఉన్నాయి. దేశ సేవలో అజ్ఞాత వీరుల సాహసాలను ఆవిష్కరించే చిత్రమిదని, ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో రిలీజ్ చేస్తున్నామని మేకర్స్ తెలిపారు. ఆదిత్యధర్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని జ్యోతి దేశ్‌పాండే, లోకేష్‌ధర్ నిర్మించారు.

# యుద్ధమనే వినాశనం మధ్య చిగురించే ప్రేమ



ప్రేమ తాలూకు భావోద్వేగాలను తెరపై ఆవిష్కరించడంలో దర్శకుడు హను రాఘవపూడిది అందెవేసిన చెయ్యి. తొలి సినిమా 'అందాల రాక్షసి' నుంచి 'సీతారామం' వరకూ ఆయన ప్రతి సినిమాలోనూ ప్రేమతో కూడిన బలమైన ఎమోషన్ ఉంటుంది. అగ్ర హీరో ప్రభాస్‌తో ఆయన తెరకెక్కిస్తున్న పానిండియా చిత్రం 'ఫౌజీ'లోనూ హీరోయిన్ పాత్ర కోణంలో అలాంటి ఎమోషనే ఉంటుందట. యుద్ధం అనే వినాశనం మధ్య చిగురించే సున్నితమైన ప్రేమను 'ఫౌజీ'లో హను రాఘవపూడి చూపించబోతున్నారు. ఓ సైనికుడి మనసులోని మమకారం, ప్రేమ కోసం తను చేసే పోరాటం 'ఫౌజీ'లో హైలైట్‌గా ఉంటుందని తెలిసింది. యుద్ధభూమిలో ఉండే ఉద్వేగం, ప్రేమలో ఉండే ప్రశాంతత.. ఈ రెండిటి మధ్య వైరుధ్యాన్ని అద్భుతంగా ఆవిష్కరించే సినిమా 'ఫౌజీ' అని, ఇది కేవలం యాక్షన్ సినిమా మాత్రమే కాదని, ఇదొక ఎపిక్ లవ్‌స్టోరీ అని చిత్రయూనిట్ చెబుతున్నది.

# అదే నా లైఫ్ యాంబిషన్



'అల్లు అర్జున్‌తో కలిసి నటించడం నా డ్రీమ్. ఆయనతో చిన్న రోల్ అయినా చేయడానికి నాకెలాంటి అభ్యంతరం లేదు' అంటున్నది ఢిల్లీ భామ రితికా నాయక్. 'అశోకవనంలో అర్జున కల్యాణం' సినిమాతో గుర్తింపు తెచ్చుకున్న ఈ వయ్యారి, 'మిరాయి'తో స్టార్ ఇమేజ్‌ని సొంతం చేసుకుంది. ప్రస్తుతం ఆనంద్ దేవరకొండ 'డ్యూయెట్'లోనూ, వరుణ్‌తేజ్ 'కొరియన్ కనకరాజు' చిత్రంలోనూ నటిస్తూ బిజీగా ఉన్నది రితికా నాయక్. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ 'సినిమాల్లోకి రావాలని నేనెన్నడూ అనుకోలేదు. ఢిల్లీలోనే నా హయ్యర్ ఎడ్యుకేషన్ పూర్తయింది. ఏదైనా జాబ్ చూసుకుందాం అనుకున్నా. కానీ ఫ్రెండ్స్ బలవంతం పెట్టడంతో తప్పక 'ఢిల్లీ టైమ్స్ ఫ్రెష్ ఫేస్' 12 సీజన్‌లో పాల్గొన్నా. ఊహించని విధంగా ఆ కాంటెస్ట్‌లో విజేతగా నిలిచా. అక్కడ్నుంచి నా ఆలోచనా విధానమే మారిపోయింది. ఎవరు ఆడిషన్స్‌కి పిలిచినా వెళ్లేదాన్ని. చివరికి 'అశోకవనంలో అర్జున కల్యాణం'తో హీరోయిన్‌గా మారాను. తొలి సినిమాకే బెస్ట్ డెబ్యూగా సైమా అవార్డు రావడంతో చెప్పలేనంత ఆనందం అనిపించింది. ఇక 'మిరాయి' నిజంగా నా లైఫ్‌లో ఓ మిరాకిలే. ఈ సినిమా పుణ్యమా అని హిందీ ఆఫర్లు కూడా వస్తున్నాయి. ఏదేమైనా నా లైఫ్ యాంబిషన్ మాత్రం ఒకటే.. బన్నీతో కలిసి నటించాలి' అని అందం గా నవ్వేసింది రితికా నాయక్.

PUBLISHED BY G.KALPANA AND PRINTED AT YAGNA PRINTERS AND PUBLICATIONS, H.NO 18-105/4, OPP HANUMANPET, MALKAJGIRI(M)MEDCHAL- 500047, MEDCHAL MALKAJGIRI DISTRICT,TELANGANA PUBLISHED FROM H.NO02-66/254,MALLAREDDY NAGAR PHASE 1, GAJULARAMARAM, QUTHBULLAPUR, MEDCHAL-500055, DISTRICT MALKAJGIRI ,TELANGANA, EDITOR : G.DAYAKAR REDDY , RNI :TELTEL/2022/83927, PHONE NUMBER 9908293393,040- 45046154